# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 3 మే 2024 పేజీలు 13


## ఏడేండ్లు పంజరంలో

# పక్షిలా ఉన్న



● గెలిచి నగరంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి ● ఏడేండ్లు పంజరంలో పక్షిలా ఉన్న ● బీఆర్ఎస్‌లో ఏ ఒక్క కార్యకర్తకు న్యాయం చేయలేకపోయా ● పెత్తనంతా కెసిఆర్, కేటీఆర్లే నిర్వహిస్తుండే ● బిజెపి మళ్లీ వస్తే రిజర్వేషన్లు రద్దువుతాయి ● అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జి రామన్ గౌడ్ దగ్గరి మిత్రుడు ● పాత కొత్త లేకుండా అందరూ కలిసి ఐక్యంగా పనిచేయాలి ● హిమాయత్ నగర్‌లో సికింద్రాబాద్ పార్లమెంటు సెంట్రల్ ఆఫీసు ప్రారంభోత్సవం ప్రారంభించిన సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి దానం నాగేందర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఏడు సంవత్సరాలు పంజరంలో పక్షుల బీఆర్ఎస్ పార్టీలో ఉన్న , ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరాక పూర్తి స్వేచ్ఛగా ఉన్నానని సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ పేర్కొన్నారు. ఏడేండ్లు ఏ ఒక్క కార్యకర్తకి పనిచే య లేకపో యానని అధికారమంతా కెసి ఆర్ ,కేటీఆర్‌ల వద్ద ఉండేదని అన్నారు. గురువారం హిమాయత్ నగర్ డివిజన్లోనీ నిలోఫర్ కేఫ్ పక్కన సికింద్రాబాద్ పార్లమెంట్ సెంట్రల్ కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి ,సీనియర్ నాయకులు

మిగతా 2లో

## సికింద్రాబాద్‌లో గెలిచి

# చరిత్ర సృష్టిస్తాం

### ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారు : టి.పద్మారావు గౌడ్



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ గాంధీనగర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అభ్యర్థి పద్మారావు గౌడ్‌తో పాటు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువనేతలు-ముఠాజయసింహా, రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. 25యేళ్ళుగా బీఆర్ఎస్ వెంట ఉంటూ, ఉద్యమంలో కీలకభూమిక పోషించడం జరిగిందని పార్టీకి ,అధినేతకు విశ్వాసపాత్రునిగా,నమ్మకమైన మనిషిగా నిలవడం ద్వారా ప్రజలకు తనపై విశ్వాసం ఉందని , సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని గెలిచి చరిత్ర సృష్టించడం ఖాయమని సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన క న్పిస్తుందన్నారు. జూబ్లీహిల్స్, సనత్‌నగర్, అంబర్‌పేట,ముషీరాబాద్...తదితర మొత్తం 5నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తన వెంటే ఉన్నారని, బలమైన ఈ ఎమ్మెల్యేల క్రియాశీలకంగా ఉన్నారని, తన గెలుపు పక్కా అని టి.పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.గొప్ప అనుభవం, ప్రజాభిమానం ఉన్న ఈ ఎమ్మెల్యేలు తన గెలుపుకు బాట వేస్తున్నారని తెలిపారు.తన పట్ల క్లీన్‌చిట్ ఉందని, ప్రజల అభిమానం ఉందని, ప్రజలంతా తన వెంట ఉన్నారని పద్మారావు పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థికిషన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో లేడని,కిషన్‌రెడ్డిగెలిచి చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్ నుండి పార్టీ మారి విశ్వసనీయత కోల్పోయాడని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తో పోయే దానం నాగేందర్ ఈసారి ఓడిపోతాడని అన్నారు. బీఆర్ఎస్ ఓట్లు చీలే ప్రసక్తిలేదని నాయకులు పార్టీ మారినంత మాత్రాన ప్రజలు, కార్యకర్తలు మారరని, పార్టీకి విశ్వసనీయతగా ఉండేవారి పట్లే ప్రజలు విశ్వాసం చూపుతారని అన్నారు. బీఆర్ఎస్‌పార్టీ అధినేత కోరడంతో తాను ఎంపీ స్థానంలో పోటీకి నిలిచానని, ప్రజలు తన వెంటే ఉన్నారని అన్నారు.

మిగతా 2లో

## మల్కాజిగిరిలో కాంగ్రెస్..బీజేపీ పార్టీలు

# రెండోస్థానం కోసమే పోటీ పడుతున్నాయి

● సంపూర్ణ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది, ● మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా



సిటీబ్యూరో,మేజర్ న్యూస్: కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండోస్థానం కోస మే పోటీ పడుతున్నా యని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యా దవ్ పేర్కొన్నారు. గురువారం మల్కాజిగిరి

మిగతా 2లో

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి



## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధులు అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 3 నుండి ప్రారంభం కానున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నేపథ్యంలో గురువారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో పోలింగ్ నిర్వహణకు కేటాయించిన ఆయా బృ ఎందాల కు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ముందస్తు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్ [illegible] కు

మిగతా 2లో

# ఏడేండ్లు పంజరంలో పక్షిలా ఉన్న

**మొదటి పేజీ తరువాయి :**జి.రామన్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా పిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ,సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కార్యాలయ ప్రాంగణమంతా కోలాహలంగా తయారైంది. నాంపల్లి, ఆసిఫ్ నగర్, ఖైరతాబాద్ ,హిమాయత్ నగర్ మరియు పార్లమెంటు పరిధిలోని ఇతర నియోజకవర్గాల నుండి తరలివచ్చిన వందలాదిమంది నాయకులు ,కార్యకర్తలు దానం నాగేందర్ విజయం ఖాయం అంటూ నినాదాలు చేశారు. జై కాంగ్రెస్... జై జై కాంగ్రెస్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జిందాబాద్ ..అంటూ మిన్నంటే నినాదాలు చేశారు. అనంతరం దానం నాగేందర్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ పార్లమెంటు స్థానాన్ని అందరి అండతో గెలుస్తానని అన్నారు. గెలిచి నగరంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో గెలవలేదని అన్నారు. తన గెలుపుతో పార్టీకి ఊపు రావడం గ్యారెంటీ అని అన్నారు. మీ అందరి అండతోనే ఆరుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేశానని అన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా రాష్ట్రానికి చేసిన పని శూన్యమన్నారు. హోం శాఖ మంత్రిగా రిజర్వేషన్ల రద్దుకు తన మద్దతు లేఖ రూపంలో తెలిపాడని అన్నారు. బిజెపి మళ్లీ గెలిస్తే బలహీన వర్గాలు రిజర్వేషన్లను కోల్పోవాల్సి వస్తుందని ... కాంగ్రెస్ను గెలిపించి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తకు ఏ సమయంలో ఏ ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆదుకునేందుకు తనకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఇన్చార్జి దీపా దాస్ మున్షి వంటి నేతల ఆహ్వానం మేరకు చేరానని తెలిపారు. నేను చేరిన రెండో రోజుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ ను పార్టీలోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్, రేవంత్ రెడ్డి ల స్నేహాన్ని సమావేశంలో గుర్తు చేశారు. రామన్ గౌడ్ డివిజన్లో చురుకైన నాయకుడనీ, ప్రజలలో నిత్యం ఉంటూ డివిజన్ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తుంటాడని చెప్పారు. ఎప్పుడు తన వద్దకు వచ్చిన మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ అభివృద్ధి కోసం ఆరాటపడుతుండడం తనకు ఆనందాన్ని కలిగించేదని గుర్తు చేశారు. అనంతరం సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మాట్లాడుతూ.. తన డివిజన్లో పార్లమెంట్ సెంట్రల్ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమన్నారు ఎన్నికల ప్రచారానికి మరో పది రోజులు మాత్రమే ఉన్నందున దానం నాగేందర్ విజయం సాధించాలంటే మనమంతా పగలు, రాత్ర తేడా లేకుండా ప్రచారం నిర్వహించాలని అన్నారు. దానం నాగేందర్ బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నాయకుడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు వివరించి చెప్పాలని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటులో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని, దానం నాగేందర్ ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని నొక్కి చెప్పారు. ప్రతి కార్యకర్త దానం నాగేందర్ ని అనుకొని ప్రచారం నిర్వహించి హిమాయత్ నగర్ డివిజన్లో అత్యధిక మెజారిటీని అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు డివిజన్ల నేతలు మాట్లాడుతూ ...దానం నాగేందర్ ను గెలిపించుకుంటామని, నగరంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వాయి భావం తీసుకొస్తామని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నయీమ్, సీనియర్ నాయకులు నిరంజన్, బీసీ నాయకులు రామారావు గౌడ్, అశోక్, ప్రభాకర్ గౌడ్ ,మహేష్, జైస్వాల్, జిక్కి, శేఖర్, గణేష్ ,యాదగిరి, సుతారి ,శారద, అంబికా ,సుజాత, బింద్య, జైస్వాల్, మాధవి, అడ్వకేట్ జేఏసీ నాగుల శ్రీనివాస్, మస్తాన్ ,ఫిరోజ్ ,నరేష్, జ్యోతి, రామారావు, జ్ఞానేశ్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో కాంగ్రెస్..బీజేపీ పార్టీలు రెండోస్థానం కోసమే పోటీ పడుతున్నాయి

**మొదటి పేజీ తరువాయి :**పార్లమెంట్ బిఅర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో బోయినపల్లి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సందర్భంగా సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మల్కాజిగిరి ప్రాంతానికి సంబంధం లేని వాళ్ళు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఒక్కడే లోకల్ ఉప్పల్ ప్రాంత వాసి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన పనులు చెప్పుకోవడానికి వంద ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ చెప్పుకోవడానికి చేసిన ఒక్క మంచి పని లేదు, పార్టీ శ్రేణుల్లో నాయకులు కార్యకర్తల కో-ఆర్డినేషన్ చాలా బాగుంది సంపూర్ణమైన మెజారిటీతో గెలుస్తున్నాం అన్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని మళ్లీ పార్టీలోకి తీసుకోము. అక్కడక్కడ నాయకులు పోతే, క్యాడర్ ఎక్కడికి పోలేదు, కొత్త నాయకులను తయారు చేస్తాం. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షోలు నేటి నుంచి ప్రారంభమవుతాయి. గ్రేటర్ హైదరాబాద్ లో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం, ప్రజలకు ఎన్నో సౌకర్యాలు కల్పించాము. ఎంపీగా లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే వారికి శాపం అవుతాయి. గ్రేటర్ హైదరాబాదులో అభివృద్ధి చేశాం, ప్రజల్లో మంచి నమ్మకం ఉంది, స్పందన చాలా బాగుంది అని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఏం జరుగుతుందో మీరే చూస్తారు. సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్ ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అని ఖండించారు. ఓయూ లో నీళ్లు లేవు, కరెంటు లేవంటే నోటీసులు ఇచ్చారు దుర్మార్గం ,దౌర్జన్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, బీజేపీల పై క్రేజ్ తగ్గింది,కేసీఆర్ ప్రత్యామ్నాయ శక్తిగా మారుతారు. దశ, దిశలు వ్యాపిస్తున్న బస్సు యాత్ర ప్రచారంలో కేసీఆర్ కీర్తి, ఢిల్లీకి కేసీఆర్ భయం పట్టుకుంది, ఆ భయం తోటే ప్రతిపక్షాలను బలహీన పరచే కుట్రలు పన్నుతున్నారని, బీఆర్ఎస్ ను నిలువరించే కుట్రలో భాగమే 48 గంటల బస్సు యాత్ర ప్రచారం నిషేధం విధించిందని దుయ్యబట్టారు. సరిహద్దు రాష్ట్రాలను దాటిన కేసీఆర్ సంక్షేమ పథకాలు జాతీయ స్థాయిలో బిజెపిని నిలువరించగలుగే శక్తి ఒక్క బీఆర్ఎస్ కే ఉంది అని స్పష్టం చేశారు.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి :**శిక్షణా తరగతులు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఈఓ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఆయా అధికారులు అత్యంత జాగ్రత్తగా పోలింగ్ నిర్వహించాలన్నారు. ఏలాంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఏ విధంగా నిర్వహించాలో విపులంగా వివరించారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల ఐడి కార్డు మరోసారి చెక్ చేయాలని సూచించారు. ఓటర్ లిస్ట్ లో చెక్ చేసి పంపాలన్నారు. ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లో పోలింగ్ నిర్వహణకు కావలసిన ఆయా ఏర్పాట్లను సజావుగా చేసుకోవాలన్నారు. ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు ఎలాంటి ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటర్ల మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటర్లకు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, పోలింగ్ నిర్వహణ సిబ్బంది విధులు పూర్తి అవగాహనతో నిర్వహించాలని తెలిపారు. మిగిలిన బ్యాలెట్ పేపర్లను సంబంధిత ఏఆర్ఓ కు స్వాధీనం చేయాలని సూచించారు. ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి సీక్రెసీ మైంటైన్ చేయాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ వైపు కెమెరా ఉండకూడదని తెలిపారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ పోస్టల్ బ్యాలెట్ ను బాక్స్ లో వేస్తున్నది లేనిది జాగ్రత్తగా గమనించాలన్నారు. ఓటు వేయడంలో తప్పులు జరగకుండా ఓటర్లు సరిగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. ఆయా పోలింగ్ సిబ్బంది ముందస్తు ట్రయల్ రన్ చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అంతకుముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ సంబంధించి ఆయా అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం జనరల్ అబ్జర్వర్ పి.ఐ. శ్రీవిద్య, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సి ఈ ఓ మధుకర్ నాయక్, అడిషనల్ కమిషనర్ సునంద,తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్‌లో గెలిచి చరిత్ర సృష్టిస్తాం

**మొదటి పేజీ తరువాయి :**తాను పక్కా లోకల్ అని 70యేళ్ళుగా తనను .తన కుటుంబాన్ని సికింద్రాబాద్ ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తన వెంటే ఉన్నారని , క్యాడర్ ప్రచారంలో పాల్గొంటుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అందరిని కలుపుకుని పోయిన తమకు సికింద్రాబాద్ లోక్సభనియోజక వర్గం తమకు చిన్నదని , తమ గెలుపు తథ్యమని పద్మారావు ధీమా వ్యక్తం చేసారు .ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గం దేశంలోని ప్రతిష్టాత్మకం ఉందని, కామన్ మాన్ , అపార్ట్మెంట్స్ లో వుండేవారు పద్మారావుదే గెలుపు అని అంటున్నారని పేర్కొన్నారు.పాదయాత్రలో ఎవరిని అడిగినా బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు ను తమ సొంత ఇంటి మనిషిగా చెబుతున్నారని, పద్మారావుకే ఓటువేస్తామని చెబుతున్నారని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన పద్మారావు పట్ల ప్రజలకు విశ్వాసం ఉందని పేర్కొన్నారు. రాంనగర్ మాజీ కార్పొరటేర్ వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమసమయంలో మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డితో పాటు టి.పద్మారావు కలసి పనిచేసారని అన్నారు. పద్మారావు గొప్ప ఉద్యమకారుడని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలుకూడా సంతోషంగా ఉన్నారని సరైన అభ్యర్థిని బీఆర్ఎస్ బరిలో దించడం తో ఉత్సాహంగా పనిచేస్తున్నారని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతుందని బీఆర్ఎస్ యువనేత ముఠాజయసింహ పేర్కొన్నారు. సికింద్రాబాద్ లోక్సభ నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ పట్ల ప్రజల స్పందన బావుందన్నారు.

# నారాయణ అధ్యాపకులకు శిక్షణ తరగతులు




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు సమాజానికి మూలస్థంబాలు . తరతరాలుగా పిల్లలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘం. సమర్ధవంతమైన ఉపాధ్యాయుడిగా ఉండటానికి చాలా కృషి అంకిత భావం అవసరం . అంకితభావంతో శ్రద్ధ, ఆసక్తితో ఉపాధ్యాయులు పని చేయుటకు వారికి తగిన శిక్షణ అవసరం. ఈ శిక్షణ తరగతులు 2024-25 సంవత్సరానికి గాను దిల్సుఖ్నగర్ బ్రాంచి నారాయణ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి జి ఎం గోపాలెరెడ్డి, ఏజీఎం హేమంబర్ ఆర్ఐ రవిప్రసాద్ ఆర్ డి మహేశ్వరి ,స్వాతి , శ్రావణి గారు,కో - ఆర్డినేటర్స్ గాయత్ర, భవాని, వాణి, ఫర్జానా, ప్రిన్సిపల్ అనిల్ కుమార్. , ఆర్ పి లు, ఏఆర్పి లు, ఏ ఓ కిరణ్ కుమారి వైస్ ప్రిన్సిపల్స్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు.

# సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగ ర పోలీస్ కమీషనరేట్‌లో సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సోసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పోలీసు విభాగంలో విధులు నిర్వహించి,పదవీ విరమణ పొందిన ఇద్దరు అదనపు డి.సి.పి.లు,ఓ ఏ.సి.పి.,7గురు ఎస్.ఐ.లు, 7గురు ఏ.ఎస్.ఐ.లు,3గురు ఏ.ఆర్.ఎస్.ఐ. లు,3గురు హెడ్ కానిస్టేబుళ్లు, ఒకరు ఎల్.జి..ఎస్.,కల్సి మొత్తం 24 మంది పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా పదవీ విరమణ పొందిన వారికి క్రెడిట్ సోసైటీ అధ్యక్షులు పరిమళ హనా నూతన్,చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ సుధా రాణి, హైదరాబాద్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లా శంకర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు మహ్మద్ ఆసిఫ్‌ఖాన్,కోశాధికారి జి.ఎస్.ఎం. విక్టర్, డైరెక్టర్ కె. రత్న కుమారి,ఏ.ఎస్.డి. శాంతి, కేశవ్ మామిడి, డి. లక్ష్మణ్‌కుమార్,పి. వినీత్,కార్యదర్శులుకల్సి వారిని ఘనంగా సత్కరించి, అనంతరం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందజేశారు.

# మోదీ గ్యారంటీల్లో పేదల అజెండా లేదు

## కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మోదీ గ్యారంటీలో పేద ప్రజల అజెండా లేదని, రాజ్యాంగాన్ని మార్చుతాం అనే అజెండాతోనే ముందుకు పోతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడమే తమ లక్ష్యమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్యక్షులు బల్లెపు మహేష్ బాబు పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.. పదేళ్లలో బీజేపీ చెప్పిన వాగ్దానాలను నెరవేర్చలేదని, రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను సంపూర్ణంగా తొలగిస్తామనే ఎజెండాతో ఎన్నికలకు రావడం సిగ్గుచేటని అన్నారు. 80 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ,ముస్లిం ,మైనారిటీలకు బిజెపి విధానాలతో శాశ్వతంగా అన్యాయం జరిగే అవకాశం ఉందని ధ్వజమెత్తారు. బిజెపి వస్తే దేశంలో ప్రజలకు స్వేచ్ఛ ఉండదని ,ఎదిగిన బలహీన వర్గాలకు గొంతు విప్పే అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందని వెల్లడించారు. బలహీన వర్గాలకు కావలసిన అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రకటించారు. దేశంలోని కంపెనీలను ,పరిశ్రమలను ప్రైవేటీకరణ చేసి యువతకు ఉద్యోగాలను ఎలా కల్పిస్తుందని ప్రశ్నించారు. జే ఎన్ టి యు లాంటి విశ్వవిద్యాలయాలలో ఉన్న మేధావులను, విద్యార్థులను అర్బన్ నక్సలైట్లుగా ప్రకటించిన బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. ప్రజల మధ్య మతం పేరుతో బిజెపి విద్వేషాన్ని నింపుతున్న చర్యలను ఎండగట్టాలని అన్నారు రాజ్యాంగాన్ని రక్షించండి... దేశాన్ని రక్షించండి అనే నినాదంతో మేమంతా పనిచేస్తామని తెలిపారు రానున్న పార్లమెంటు ఎన్నికలలో మతతత్వ బిజెపిని ,అవినీతి కుటుంబ పార్టీ అయినా బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, నేషనల్ జనరల్ సెక్రటరీ సిహెచ్ బాలకృష్ణ, ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనారిటీ ఫెడరేషన్ అధ్యక్షులు సనా ఉల్లాఖాన్ ,మాల మహానాడు అధ్యక్షులు వడాల భాస్కర్, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్, రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు సలీం బాషా, ఓయూ జేఏసీ అధ్యక్షులు మంచాల లింగస్వామి రహీం తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోదీకే : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారుచేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. గురువారం ఆయన శేరిలింగంపల్లి నియోజకవర్గం, నల్లగండ్ల లోని లక్ష్మి విహార్ ఫేస్ 1, హుడా ట్రేడ్ సెంటర్, కాలనీతో పాటు పలు పార్కుల్లో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. అయితే శేరిలింగంపల్లి ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం గెలుచుకొని రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దాం : కొండల్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ ;చంపాపేట్ లోని మినర్వా గార్డెన్స్ లో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమానికి ఎనముల కొండల్ రెడ్డి విచ్చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘు మా రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి , మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి , శ్రీపాల్ రెడ్డి ,జిట్టా సురేందర్ రెడ్డి , ఓరుగంటి వెంకటేష్ గౌడ్ ,జంగయ్య గౌడ్ ,భాను ప్రకాష్ రెడ్డి, శివ, దాసరి వెంకటేష్, నోముల రవీందర్ గౌడ్ ,జక్కా సందీప్ ,నిష్కాంత్ రెడ్డి, గౌతంరెడ్డి, బాలకృష్ణ, పూల నాగరాజు ,రఘునందన్ రెడ్డి మొదలగు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు మరియు డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కా అధ్యక్షులు కార్యదర్శులు సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొండల్ రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా అందజేయవలసిన అవసరం మనందరిపై ఉందన్నారు.



## హస్తినాపురం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ; మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం తన కూతురు మనీషా విస్తృతంగా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. హస్తినాపురం డివిజన్ శివ సాయి నగర్, అర్పిత ఎంక్లేవ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, విరాట్ నగర్ కాలనీ, సుభాష్ చంద్రబోస్ కాలనీ, దత్త నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిండి శశిధర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత నాలుగు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆమె తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, అరవింద్, షకీర్ ,మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతే వునాది కావడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రత్యే చర్యలు తీసుకుంటూ, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టుల వారిగా తర్ఫీదు అందిస్తూ, అత్యుత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా మంటేస్సోరి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశభోదనే కాకుండా వారికి ప్రేరణ కలిగే విషయాలను చెబుతూ ఉత్తేజ పరుస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించేది పదో తరగతి. ఆ పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలి తాల్లో విజయనగర్ కాలనీ కూకట్ పల్లిలో ఉన్న మంటేస్సోరి విద్యార్థులు మార్కులను మారుమ్రోగించారు.పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో తమ ప్రతిభను చాటి సత్తా చూపించారు. 2023-24 10వ తరగతి ఫలితాల్లో సాత్విక్ 10/10 జిపిఏ తీసుకురావడం పాఠశాలకు చాలా గర్వకారణం అని అన్నారు. అలాగే ప్రవీణ్, జయశ్రీ, ఇషా ఇర్ఫాన, మనీషా బాటి, నలుగురు విద్యార్థులకు 9.8 జిపిఏ రావడం చాలా గర్వకారణంగా ఉందని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. అదేవిధంగా 9.0 జిపిఏ 20 మందికి పైగా విద్యార్థులకి రావడం మంటేస్సోరి చరిత్రలోనే నిలిచిపోయింది. పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటూ ఫలితాలలో కూడా తమ సత్తా చాటినందుకు పాఠశాల డైరెక్టర్స్ ప్రిన్సిపల్స్ డీన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతిభను చూపిన విద్యార్థులకు సన్మానం చేసి చిరు సత్కారాన్ని అందించారు.

### సాలభంజిక స్టూడియో ఫర్ ఆర్ట్స్ అండ్ పెర్ఫార్మన్స్

## 6వ వార్షికోత్సవ వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సాలభంజిక స్టూడియో ఫర్ ఆర్ట్స్ అండ్ పెర్ఫార్మన్స్ 6వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం త్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి సరళ కుమారి మాట్లాడుతూ సాలాభంజిక ఎందరో కళా కారులను తీర్చి దిద్దిందని, మన సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాల వారికి అందించడం అభినందనీయమని అన్నారు.ఒక సంస్థను నిరాటంకగా అరెళ్లు ఒక మహిళ నడపడం అంత సులువైన విషయం కాదని,కేరళ రాష్ట్రం లోనే కాకుండా ,హైద్రాబాద్ లో కూడా సాలాభంజిక శాఖలను స్థాపించి నడుపుతున్నారని అభినందించారు.శివ పంచాక్షరీ, దశావతారాలు,మండూ క శబ్దం,అన్నమాచార్య కీర్తనలు,తరంగం,తిల్లా న,నృత్యాలను చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలోనాట్య గురువులుగంటా పద్మజ లంకేశ్,కోన జానకీ మోహన్ రావు,బద్దర్ రావు ,డా ఆరవ ఆంజనేయులు,అడ్డాల నాగేశ్వర రావు,డా అరవ ఆంజనేయులు గార్లను ఘనంగా సత్కరించారు.ప్రముఖ నటి రాగిణీ, గంధం బసవ శంకర రావు,పాలపర్తి సంధ్యారాణి శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, దైవజ్ఞ శర్మ విశిష్ట అతిథులుగా ఆహ్వానింపబడ్డారు.సాలాభంజిక వ్యవస్థాపకులు డా.పట్టాలి ధన్య మీనన్,మరియు సంస్థ సభ్యులు దీప పట్టాలి,రమా వాణి సుందరి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3వ తేదినుంచి హెూం ఓటింగ్‌ను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలి

### చైర్మన్ డా. బి. కేశవులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత ఏన్నికల కమీషన్ ఈనెల 3వ తేదినుంచి నిర్వహించనున్న హోం ఓటింగ్‌ను అర్హులైన వారందరు పూర్తిగా వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఏలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా. బి. కేశవులు తెలిపారు. ఏన్నికల్లో వృద్ధాప్యంతో పోలింగ్ కేంద్రానికి వెళ్ళలేని వృద్దులు,వికలాంగులకోసం కేంద్ర ఏన్నికల కమీషన్ ప్రత్యేకంగా హోం ఓటింగ్‌వంటి సౌక ర్యంను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏండలు మండిపోతున్న నేపథ్యంలో ఈనెల 13వ తేదిన జరిగే ఓటింగ్ సమయాన్ని పెంచినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ఏన్నికల కమీషనర్ వికాస్ రాజ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తు న్నట్లు ఆయన చెప్పారు.

# ట్యాంకర్ మేనేజ్ మెంట్‌పై ఎండీ సమీక్ష



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా పెంచాలని ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ట్యాంకర్ మేనేజ్ మెంట్ పై గురువారం ఆయన జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎండీ మాట్లాడుతూ.. మే నెలలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున.. ట్యాంకర్ బుకింగ్ కూడా పెరిగే అవకాశముందని, అందుకు అనుగుణంగా ట్యాంకర్ల సంఖ్య, ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్లను పెంచుకోవాలని సూచించారు. ట్యాంకర్ డెలివరీ సమయాన్ని సాధ్యమైనంత తగ్గించాలని సూచించారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికల ద్వారా వినియోగదారులకు త్వరగా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయవచ్చన్నారు. ఏప్రిల్ నెలలో మొత్తం 2,37,570 ట్యాంకర్ ట్రిప్పులను డెలివరీ చేశామన్నారు. కాగా ఏప్రిల్ 1వ తేదీ నాటికి 613 ట్యాంకర్లు ఉండగా.. ప్రస్తుతం 840 వరకు పెంచుకున్నట్లు తెలిపారు. మరిన్ని ట్యాంకర్లు సమకూర్చుకుంటామని వివరించారు. నగరంలో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలపైనా ఆరా తీశారు. సక్రమంగా నడుస్తున్నాయా లేదా, ప్రజల నుంచి వస్తున్న ఆదరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసీసీతో పాటు.. స్థానిక కార్యాలయాల్లో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ★ట్యాంకర్ బుకింగ్ విధానం (శాతాల్లో): ★వినియోగదారులు వివిధ మార్గాల ద్వారా ట్యాంకర్ బుక్ చేసుకుంటున్నారు. అందులో మొబైల్ యాప్ ద్వారా 48.96, ఐవీఆర్ఎస్ (కస్టమర్ కేర్) - 36.78, జలమండలి అధికారిక వెబ్ సైట్ ద్వారా 14.16, ఇతర మార్గాల్లో 0.10 శాతం మంది ట్యాంకర్లు బుక్ చేసుకున్నారు. ఈ సమీక్షలో డైరెక్టర్ ఆపరేషన్స్-1, అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు. **ట్యాంకర్ బుకింగ్, డెలివరీ సరళి:** క్ర.సం. వివరాలు మార్చి 31 నాటికి ఏప్రిల్ 30 నాటికి 1 మొత్తం ట్యాంకర్లు 613 840 , 2 ఫిల్లింగ్ స్టేషన్లు 70 88, 3 ఫిల్లింగ్ పాయింట్స్ 108 1624 రోజువారీ బుకింగ్స్ 4,945 7,193, 5 రోజువారీ డెలివరీ 6,579 9,275, 6 సరఫరా చేసిన ట్రిప్పులు 1,69,452 2,37,570

## ప్రొడక్షన్ మహిళా వర్కర్ నాగమణి ఆధ్వర్యంలో తమిళ హీరో అజిత్ పుట్టిన రోజు వేడుకలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అభిమానం కి హద్దులు ఉండవంటారు. అభిమానం ఉంటే ఎంతటివారైనా ఏదైనా చెయ్యడానికి సిద్ధపడతారు. సినీ ఆక్టర్స్ పై అభిమానం పెంచుకుంటే మరింత మనసుపెడతారు. ఈ కోవలోకే వస్తారు నాగమణి. కొన్నేళ్లుగా సినీ ప్రొడక్షన్ మహిళా వర్కర్ గా రోజు వారి కూలి గా పనిచేస్తున్న నాగమణి కి తమిళ హీరో అజిత్ అంటే చాల అభిమానం, అభిమానం ఎంతవరకు ఉందంటే అజిత్ పేరు పచ్చబొట్టు వేయించుకొని ప్రతి ఏడాది అజిత్ పుట్టిన రోజుకు కేక్ ని కట్ చేస్తాది. అలాగే మే 1న అజిత్ పుట్టిన రోజు పురస్కరించుకొని సినీ మహిళా వర్కర్స్ అధ్యక్షురాలు లలిత ని ముఖ్య అతిధిగా పిలిచి కేక్ ని కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసి తన అభిమానాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా లలిత తో పాటు యూనియన్ సెక్రటరీ చంద్రకళ, కోశాధికారి శ్యామల, పలువురు తదితరులు నాగమణి ని అభినందించారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి :ఎమ్మెల్యే మల్లారెడ్డి

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గంలో ముడుచింతల పల్లి గ్రామంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగాడి లక్ష్మా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో కలసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డినీ గెలిపించాలని ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి లోక్సభ స్థానంలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో అన్ని విధాలుగా అభివృాఎద్ధితో పాటు సంక్షేమ పథకాలు కూడా అందించి ప్రజల ఆదరాభిమానాన్ని చూరగోన్నామని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిస్తే మరింత అభివృాఎద్ధి సాధించవచ్చని అన్నారు.



## మైనార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 6వ తేదీన మైనారిటీ నాయకులతో కలిసి నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సుద్ అలీ, డాక్టర్ హుస్సేన్, యూసుఫ్, సలీం జావిద్ బేగ్, ఇబ్రహీం ఖాన్, ఎండీ. ఫిరోజ్, మోయిజ్, అర్షద్, నదీమ్ రాయ్, శన్ను, మూసా ఖాన్, మంజూర్ అలీ, ఇతర మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, ఆ చల్లని తల్లి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం వరంగల్ లోని శ్రీ భద్రకాళీ అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ దర్శించుకుని, ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనంత స్వామి ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మాజీ వార్డు సభ్యులు నరసింహ, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మన్, 25వార్డు యూత్ ప్రెసిడెంట్ భార్గవ్, నాయకులు కోటేశ్, శ్రీనివాస్, నరింహ, కిరణ్, రాము, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతే పునాది

### ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతే వునాది అని, ఉపాధ్యాయులు పాఠ్యాంశభోదనే కాకుండా వారికి ప్రేరణ కలిగే విషయాలను చెబుతూ ఉత్తేజ పరుస్తు, ఒత్తిడిని అధిగమించేలా విద్యార్థుల భవిష్యత్తు వునాది వేస్తున్న నవ జ్యోతి హై స్కూల్ ఉపాధ్యాయులు ఎంతో కృాఎషి చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఐడిపిఎల్ లోని నవ జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ ఇందిరా ఆధ్వర్యంలో పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపిఏతో ఉత్తమ ఫలితాలు సాధించిన 30 మంది విద్యార్థులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ విద్యార్థులు మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టులపై పూర్తిస్థాయి పట్టును సాధించినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. అనంతరం 10/10 జిపిఎ సాధించిన 30 మంది విద్యార్థులకు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని ఎమ్మెల్యే చేపీ వివేకానంద చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తాం : కొండా సంగీతా రెడ్డి



హైదరాబాద్, 2 మే 2024: చేవెళ్ల ప్రాంతంలోని వెనుకబడిన ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృాఎషి చేస్తామన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భార్య కొండా సంగీతారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన ఆమె షాహిన్ నగర్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ దేశంలో మైనారిటీల అభివృాఎద్ధి కోసం భారతీయ జనతా పార్టీ ఎంతో కృాఎషి చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజలను అన్ని మతాలను సమానంగా ఆదరిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ముద్ర లోన్స్ వంటి పథకాల్లో అధిక సంఖ్యలో లబ్ధిదారులు ముస్లింలేనని కొండా సంగీతారెడ్డి అన్నారు. కొన్ని పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం భారతీయ జనతా పార్టీని ముస్లిం వర్గాలకు దూరం చేసే కుట్రలు చేస్తున్నాయని అలాంటి కుట్రలను మైనార్టీ సోదరులు నమ్మొద్దని ఆమె పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని వెనుకబడిన ముస్లిం మైనార్టీల సమస్యలన్నింటిని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు ఎంపీగా విజయం సాధించిన ప్రారంభంలోనే పరిష్కరిస్తారని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు తేజం చిన్నారి కలశకు డాక్టరేట్ ప్రదానం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: పుట్టగానే పరిమళించింది ఓ చిన్నారి గులాబీ వచ్చేటప్పుడు ఏమీ తీసుకురాము అనే నానుడిని అలవోకగా పక్కకు నెట్టేసింది. ఆనందాలతో పాటు సకల అవసరాలకు భరోసానిచ్చే కలశ ఫౌండేషన్‌ని లోకానికి గిఫ్ట్‌గా ఇచ్చింది.ఇంతకీ ఆ చిన్నారి ఎవరు? పుట్టుకతో సాధించిన విజయాలు ఏమిటి? ప్రస్తుతం తను సాధించిన విజయాలు, సాధించబోతున్న విజయాలు ఏ దశలో ఉన్నాయో ఒకసారి పరికిద్దాం. అది ఆగస్టు 13, 2013... తెలుగు నేలను పులకింపజేస్తూ ఈ లోకంలో అడుగు పెట్టింది ఆ బంగారు తల్లి. పేరు కలశ... కలశ నాయుడు.. పసితనము నుండే పరుల కష్టాలకు స్పందించడం మొదలుపెట్టింది తనలాంటి పసిపిల్లలు, పనివాళ్ళుగా ఉండడం చూసి తట్టుకోలేకపోయింది ఆ చిన్నారి గుండె. తన వంతుగా, తన వయసుకు తెలిసినంతగా సాయం ప్రారంభించింది. పలకలు, బలపాలు, చాక్లెట్లు, ఆట బొమ్మలు... ఒకటేమిటి ఎవరికి ఏ అవసరం ఉన్నా అన్నీ ఇచ్చేస్తూ ఉండేది. ఆ చిన్నారి దాన గుణానికి, సేవా తత్వానికి మురిసిపోయిన ఆమె తల్లిదండ్రులు ఆమెకు కావాల్సినంత స్వేచ్ఛనిచ్చారు. చేయూతను అందించారు. దాని ఫలితమే కలశ ఫౌండేషన్ సాధించిన ఘన విజయాలు. వాటిలో మచ్చుకు కొన్ని తెలుసుకుందాం. అక్షర కలశం అనే జ్ఞాన జ్యోతిని వెలిగించి ఎందరో చిన్నారుల జీవితాల్లో వెలుగులు పంచుతుంది. విభిన్న రంగాలలోని విశిష్ట సేవలు అందించిన మహిళా మూర్తులను గుర్తిస్తూ, వారిని గౌరవిస్తూ మార్వలెస్ ఉమెన్ పురస్కారాలతో సత్కరిస్తుంది. గ్రీన్ రన్ పేరిట పర్యావరణ పరిరక్షణకై ప్రజల్లో లోతైన అవగాహన కోసం పాటుపడుతుంది. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తుంది. చిన్నారి కలశ తన సేవలను దేశ సరిహద్దులు దాటి విస్తరించింది. ఎన్నో దేశాల అవార్డులు, రివార్డులు తనను వరించాయి. అవన్నీ ఒక ఎత్తు, ఇప్పుడు యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ అందించిన గౌరవ డాక్టరేట్ మరో ఎత్తు. సామాజిక సేవా రంగంలో ఆ చిన్నారి చేసిన సేవను గుర్తించి లండన్ పార్లమెంటు భవనంలో.. చిన్నారి కలశ నాయుడు ప్రపంచవ్యాప్తంగా అతిచిన్న వయస్కురాలైన సమాజ సేవకురాలుగా అరుదైన గుర్తింపు సొంతం చేసుకుంది. పలు దేశాలలో చిన్నారి కలశ అందించిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ పురస్కారం, గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. బ్రిటిష్ పార్లమెంట్, గౌరవ పార్లమెంటు సభ్యులు, గ్రేట్ బ్రిటన్ లోని ఇండియన్ హైకమీషనర్, అనేకమంది ప్రముఖులను ఉద్దేశించి చిన్నారి కలశ రెండు నిమిషాల పాటు అద్భుతంగా ప్రసంగించడం జరిగింది. అంతేకాదు కలశ నాయుడు గురించి లండన్ పార్లమెంట్‌లో రెండు నిమిషాల నిడివి గలిగిన ఆడియో విజువల్ ప్లే చేయడం జరిగింది. అతి ముఖ్యమైన పార్లమెంటు క్వశ్చన్ అవర్ లో భాగం కావలసి వచ్చినందున గ్రేట్ బ్రిటన్ ప్రధాని రిషి సునక్, ఈ కార్యక్రమంలో భాగం కాలేకపోయినందుకు విచారం వ్యక్తం చేశారు. అంతేకాక చిన్నారి కలశ నాయుడు కఠోర శ్రమ, నిబద్ధతను గుర్తించి, గౌరవించుకోవడం ఒక సదవకాశం అని, ఇంత చిన్న వయసులో తను అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని, ఈ పురస్కారం తనకు మేము అందించే గౌరవం, విశ్వ మానవ సేవలో ఈ చిన్నారి అత్యుత్తమ శిఖరాలు అందుకోవాలని ఆశిస్తున్నాను అని అన్నారు. చిన్నారి కలశ నాయుడిని తనతో కలిసి ఒక ప్రత్యేక హై-టీ పంచుకోవలసిందిగా ఆహ్వానం పలుకుతూ, తన అత్యద్భుత సేవలు మరియు ఈ వ్యక్తిగత విజయానికి ప్రతిగా ప్రతిష్ఠాత్మకమైన లండన్ పార్లమెంట్ సందర్శించవలసిందిగా వ్యక్తిగత ఆహ్వానం అందించడం జరిగింది.

# కేటీఆర్‌ను కలిసిన జవహర్‌నగర్ కార్పోరేటర్లు గండి రాంచందర్, మేక లలితయాదవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)ను గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్లు గండి రాంచందర్, మేక లలితయాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జవహర్‌నగర్ కార్పోరేషన్‌లో జరుగుతున్న లొకసభ ఎన్నికల ప్రచారం గురించి అడిగి తెలుసుకున్నారు. జవహర్‌నగర్‌కు కోట్ల రుపాయల నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం వెచ్చించి ఎంతో అభివృద్ధి చేసిందని, చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపుతు కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరాలని సూచించారు. త్వరలో జవహర్‌నగర్‌కు వస్తానని తెలిపినట్లు వారు తెలిపారు.

# కల్లు దుకాణాల దాడులపై భగ్గుమన్న గౌడ సంఘాల జేపీసీ నాయకులు

**- గౌడ సంఘం నేత బబ్బూరి భిక్షపతి గౌడ్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం**

**- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని కల్లు దుకాణాలపై పోలీసులు అక్రమంగా దాడులు చేసి, యజమానులను అరెస్టు చేయడాన్ని గౌడ సంఘాల జేపీసీ తరఫున గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ తీవ్రంగా ఖండించారు . ఈ మేరకు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ విషయంలో నగర డిజిపి కొత్తకోట శ్రీనివాసరెడ్డి కల్పించుకొని కల్లు దుకాణాలపై వరుస దాడులను నిరోధించాలని కోరారు. ఈ దాడులతో కల్లు గీత సొసైటీ దారులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అనే విషయాన్ని అధికారులు, ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం నేత బబ్బూరి బిక్షపతి గౌడ్ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం ఉద్దేశపూర్వక దాడులుగా గుర్తిస్తున్నామని అన్నారు. ఆప్కారి శాఖకు సంబంధం లేకుండా పోలీసులు గీత వృాఎత్తిదారులు, కల్లుగీత సొసైటీల పైన దాడులు చేయడం హేయమైన దుశ్చర్యగా భావిస్తున్నామని ఆక్రోషించారు. ఇప్పటికైనా కల్లు దుకాణాలపై దాడులు ఆపకుంటే గౌడ సంఘాల జేపీసీ నుంచి తీవ్రమైన ప్రతిఘటనలను చవిచూడాల్సి వస్తుందని అంబాల నారాయణ గౌడ్ హెచ్చరించారు. అరెస్టు చేసిన వృాఎత్తిదారులను, సొసైటీ యజమానులను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వంగ సదానందం గౌడ్, నక్క కృాఎష్ణ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, బొమ్మగాని శంకర్ గౌడ్, అబ్బయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే చర్యలు తప్పవు : కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ ;ప్రజలకు ఇబ్బందులు కలిగే పనులు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. లింగోజిగూడ డివిజన్ జనప్రియ కాలనీ నుండి వడ్డెర బస్తీ వరకు జిహెచ్ఎంసి నిధులు సుమారు మూడున్నర కోట్లతో నిర్మించిన బాక్స్ డ్రై ను తొలగించాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .ఈ విషయాన్ని జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు . లింగోజిగూడ డివిజన్ జనప్రియ నుండి వడ్డెర బస్తి వరకు గత మూడు సంవత్సరాల క్రితం డ్రైనేజీ నిర్మించగా ఇటీవల వై ఎస్ ఆర్ గార్డెన్ వెనకాల ల్యాండ్ ఓనర్ డ్రైనేజీని తాను సొంతంగా నిర్మించి తన కిష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని జిహెచ్ఎంసి నిధుల ద్వారా నిర్మించిన డ్రైనేజీని తొలగిస్తున్నారని పైన ఎప్పుడు అవుతుంది కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయటంతో గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి కార్పొరేటర్ మాట్లాడారు. 22 కాలనీలకు డ్రైనేజీ ఎంతో ఉపయోగపడుతుందని డ్రైనేజీ డిజైన్ మారుస్తే ఆయా కాలనీల వాళ్ళు అనేక ఇబ్బందులకు గురైతారని ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్మించిన డ్రైనేజీని దాని ప్రక్కకు 30 ఫీట్ల రోడ్డును నిర్మించే విధంగా కృాఎషి చేస్తానని తెలిపారు. వర్షాలు కురిస్తే ఆయా కాలనీల వాళ్ళు వర్షపు నీళ్లతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో నాటి ప్రభుత్వ అధికారులు మాట్లాడి ఆనాడు యజమాని ఇచ్చిన మాట ప్రకారం నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన ప్రియా అపార్ట్మెంట్స్, సాయి నగర్ కాలనీ, వడ్డెర బస్తి, భాగ్య నగర్ కాలనీ వాసులు వున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 4వ తేదీన మేడ్చల్ నియోజకవర్గంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు కోరారు. అనంతరం రోడ్ షో జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఆర్మీ బూట్ క్యాంప్



హైదరాబాద్, మేజర్ న్యూస్: నెక్సస్ హైదరాబాద్ మాల్ పద్దెనిమిది ఏళ్లలోపు పిల్లల కోసం ప్రత్యేకంగా ఆర్మీ బూట్ క్యాంపు ప్రారంభించింది. ఈ క్యాంప్ ఈనెల 31వ తేదీ వరకు ఉండనుంది. దీనిని యువ రికట్ల కోసం సాహసంతో కూడిన ప్రయాణంగా చెప్పవచ్చు. ఈ క్యాంప్ ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్ర తొమ్మిది వరకు ఉంటుంది. ఆర్మీ బూట్ క్యాంప్ పాల్గొనేవారిలో జట్టుకృాఎషి, స్థితిస్థాపకత, శారీరక దృాఎఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో థ్రిల్లింగ్ కార్యకలాపాలను అందిస్తుంది. రాక్ క్లైంబింగ్ నుంచి ఆర్మ్ రెజ్లింగ్ వరకు, రైఫిల్ షూటింగ్ నుంచి టన్నెల్ క్రాలర్ ద్వారా నావిగేట్ చేయడం వరకు ఉంటుంది. నిజ జీవితంలో సైనిక శిక్షణ సవాళ్లు ఉత్సాహాన్ని అనుసరించేలా రూపొందించబడింది.ఈ ఆర్మీ బూట్ క్యాంపు హాజరు కావాలనుకునే వారు టికెట్లు తీసుకోవాల్సి ఉంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు పిల్లలకు రూ. 199, శని, ఆదివారాలు, పబ్లిక్ సెలవుల్లో ఒక్కొక్కరిక రూ. 299 టికెట్ ధరలు ఉన్నాయి. అయితే, ప్రత్యేక ఆఫర్ కింద రూ. 5,000 షాపింగ్ చేయడం ద్వారా ఒకరికి ఉచిత ప్రవేశం కల్పించనున్నారు. శని, ఆదివారాల్లో సైనిక శిక్షణ, వ్యూహాలకు సంబంధించి వివిధ అంశాలపై మధ్యాహ్నం మూడున్నర నుంచి రాత్ర ఎనిమిదిన్నర గంటల వరకు ప్రత్యేకమైన వరా ష్లో పాల్గొనే అవకాశం ఉంటుంది.

# అడిక్‌మెట్‌లో పద్మారావు ప్రచారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్ లో సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం చేసారు. ఈ పాదయాత్ర లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ యువనేత ముఠాజయసింహా, రాంనగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వైభవంగా భూనీలా సమేత శ్రీశ్రీనివాస వెంకటేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 26వ డివిజన్ శ్రీనివాస్ నగర్ నందు గల నిజాంపేట్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి వారి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అయిన ఆ శ్రీనివాసుడిని కొలవడం ద్వారా ఆపదలు తొలగడంతోపాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, నాయకులు సాంబాశివా రెడ్డి, దశరథ్, స్వామి, అనిల్ కరుటూరి, డివిజన్ అధ్యక్షులు స్టాలిన్ రెడ్డి, బొబ్బా శ్రీనివాస్, మేకల మధుసూదన్, బిక్షపతి, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు శిల్ప , యువ నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దానం అందుకే ఎమ్మెల్యే సీటుకి రాజీనామా చేయలేదా ???



ఖైరతాబాద్ మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ తీరుతో కాంగ్రెస్ పార్టీ కేడర్ గుర్రుతో ఉన్నారు ఎందుకంటే దానం నాగేందర్ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని పోవడం లేదని మండిపడుతున్నారు. మిగతా పార్టీల కంటే ప్రచారంలో వెనుకబడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రచారానికి మరో తొమ్మిది రోజులే ఉండడం.. ఎంపీ అభ్యర్థి తీరు మారకపోవడంతో కార్య కర్తలు ఆందోళన చెందుతున్నారు. ప్రత్యర్థి పార్టీలు బలంగా ఉన్న చోట రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం చేయాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఏ ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలోనూ పూర్తి స్థాయిలో ప్రచారం చేపట్టలేదు. దీంతో గెలువు ఎలా సాధ్యమని సొంత పార్టీలోనే చర్చ నీయాంశంగా మారింది. ఎంపీగా ఓడితే రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు ఇవ్వాలనే కండీషన్తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగినట్లు ప్రచారం జరుగుతున్నది.:అందుకే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు అని గుసగుసలాడుతున్నారు ఇప్పుడు సికింద్రాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎదురీదుతోంది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అ భ్యర్థిగా పోటీచేస్తున్న దానం నాగేందర్ ప్రచారం లో ఇతర పార్టీల అభ్యర్థుల కంటే వెనకబడి ఉ న్నారని సొంతపార్టీ నేతలే చర్చించుకుంటున్నా రు. ఎన్నికల సమయంలో పార్టీ నాయకులు, కా ర్యకర్తలతో పాటు తటస్థంగా ఉన్నవారిని సైతం కలువుకుపోయి ప్రచారం చేపట్టాల్సి ఉండగా దానం అటువంటివి ఏమీ చేయడం లేదనే విమ ర్శలు వినబడుతున్నాయి. దాదావు 85 శాతం అక్షరాస్యులు ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో గెలువు అన్ని పార్టీలకు ఓ సవాల్ వం టిది. ఇక్కడ గెలిచిన పార్టీనే కేంద్రంలో అధికా రంలోకి వస్తుందనే నమ్మకం కూడా ఉంది. ఈ సెగ్మెంట్ పరిధిలో సికింద్రాబాద్, సనత్నగర్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి, అంబర్పే ట్, ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిల్లో ఖైరతాబాద్ నుంచి కారు గు ర్తుతో గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ లోకి జంప్ చేశారు. నాంపల్లిలో ఎంఐఎం మిన హాయిస్తే ఇతర అన్ని సెగ్మెంట్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇలా ప్రత్యర్థి పార్టీలు బలం గా ఉన్న చోట రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేయాల్సి ఉండగా ఆయన ఇప్పటి వరకు ఏ అ సెంబ్లీ నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ప్రచ రం చేపట్టలేదు. దీంతో గెలువు ఎలా సాధ్యమని కార్యకర్తలు మదన పడుతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ పాగా వేసి 2. 2014, 2019 వరుసగా 2 సార్లు గెలుస్తూ వస్తోంది. ఈ పర్యా యం గెలిచి హ్యాట్రిక్ సాధించాలని బీజేపీ పావులు కదువుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ దక్కించు కున్న దానం నాగేందర్ ప్రచా రంలో అంతగా కనబడకపోవడంతో పోటీ బీఆ ర్ఎస్, బీజేపీల మధ్యనే ఉంటుందనే చర్చ జరుగుతోంది. కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్లు ప్రతినిత్యం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రచారం తో హోరెత్తిస్తుండగా దానం నాగేందర్ శక్తి, స మర్థ్యాల మేరకు ప్రచారం చేపట్టకపోవడం కా గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలలో పలు రకా ల అనుమానాలు రేకెత్తిస్తున్నాయి ఒకవేళ ఓటమి పాలైనా రాష్ట్ర మంత్రి క్యాబినెట్లో బెర్త్ దక్కు తుందనే నమ్మకంతో ఉన్నారని, అందుకే పార్ల మెంట్ అభ్యర్థిగా అంతగా ఆసక్తిచూపడం లేదనే టాక్ వినబడుతోంది ఇకనైనా నమ్మి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన దానం ప్రచారం చేసి గెలుస్తాడా లేక మౌనంగా ఉండి మంత్రి పదవి దక్కించుకుంటాడా కాలానికి వదిలేద్దాం

# అమలు చేయలేని పథకాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

## కాసానిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం...కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్, యూత్ కాలనీలలో పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసానిని అఖండ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ పాలనను ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# పాన్ షాప్ నిర్వాహకులకు ఐదు రోజుల జైలు శిక్ష

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లేట్ నైట్ పాన్ షాప్ నడువుతున్న ముగ్గురు వ్యక్తులకు ఐదు రోజుల సాధారణ జైలు శిక్ష ను నాంపల్లి వి ఎస్పిఎల్, ఎం ఎం కోర్టు మెజిస్ట్రేట్ సింగారవు సత్యనారాయణ విధించారు. నారాయణగూడ అడ్మిని ఎస్ఐ నరేష్ కుమార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... దత్త నగర్,ఎస్ కే పాన్ షాప్ నిర్వాహకుడు ఎండి అతిక్ (25), హైదర్గూడా కు చెందిన ఎండి సాల్మన్ (21), మలక్పేటకు చెందిన ఎండి హర్షద్ (32)లు రాత్ర సమయాల్లో 11 గంటలు తర్వాత కూడా స్టేషన్ పరిధిలో పాన్ షాప్ లను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీనిని తీవ్రంగా పరిగణించిన పోలీసు అధికారులు ముగ్గురి పైన కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. దీంతో మెజిస్ట్రేట్ వీరికి యు/ఎస్ 21/76 సిపి ప్రకారం ఇ - పెట్టి కేసు, కింద వీరికి శిక్ష ఖరారు చేసినట్లు తెలిపారు. కనుక స్టేషన్ పరిధిలో వ్యాపారులు ఎవరైనా రాత్ర 11 గంటల తర్వాత వ్యాపారాన్ని నిర్వహిస్తే శిక్షార్హులవుతారని నారాయణగూడ సిఐ యు చంద్రశేఖర్ హెచ్చరించారు.

# భారతి ఎయిర్‌టెల్‌తో భాగస్వామ్యం అయిన సన్ టివి నెట్‌వర్క్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఐదు మిలియన్లకు పైగా పెయిడ్ సబ్స్క్రైబర్స్ తో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృఎద్ధి చెందుతున్న ఓటీటీ అగ్రిగేటర్ సర్వీస్ ఉన్న ఎయిర్ టెల్ ఎక్స్ట్రీమ్ ప్లే ఈరోజు సన్ టీవీ నెట్వర్క్ లిమిటెడ్ వారి యాజమాన్యం మరియు నిర్వహణలో గల ఒక ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్ సన్ ఎన్ ఎక్స్ టితో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు భారతదేశంలోని ప్రముఖ టెలీకమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన భారతీ ఎయిర్ టెల్ ప్రకటించింది..ఎయిర్ టెల్ ఎక్స్ట్రీమ్ కస్టమర్లు ఇప్పుడు సన్ ఎన్ ఎక్స్ టి యొక్క 50,000లకు పైగా గంటల కంటెంట్ను ఆస్వాదించవచ్చు, ఇందులో భాగంగా బ్లాక్బస్టర్ సినిమాలు, ప్రత్యేకమైన సిరీస్లు, టీవి షోలు, లైవ్ టీవి, పిల్లల కంటెంట్ మరియు మరెన్నో తమిళం నుండి తెలుగు, కన్నడ, మలయాళం, బంగ్లా, మరియు మరాఠీ వరకు అనేక భాషల్లో వీక్షించచవచ్చు. వినియోగదారులు ఎయిర్ టెల్ ఎక్స్ట్రీమ్ మ్లోని 23 కంటెంట్ యాప్స్ నుండి కంటెంట్ను ఆనందించగలది అయిన ఇది భారతదేశంలో ఒకే యాప్లో అగ్రిగేట్ చేయబడిన ఓటీటీ కంటెంట్ యొక్క అతిపెద్ద బొకేలలో ఒకటిగా నిలిచింది. మొబైల్లు, టాబ్లెట్లు, ల్యాప్టాప్ల సహా అన్ని పరికరాల్లో ఏర్టెల్ ఎక్స్ట్రీమ్ ప్లేని యాప్ ద్వారా లేదా వెబ్ ద్వారా పెద్ద స్క్రీన్లు యాక్సెస్ చేయగల ప్రతి వినియోగదారు కోసం ఒకే యాప్, ఒకే సబ్స్క్రిప్షన్, ఒకే సైన్-ఇన్, యూనిఫైడ్ కంటెంట్ సెర్చ్ మరియు ఆధారిత వ్యక్తిగతీకరించిన క్యూరేషన్ వంటి ప్రత్యేక ఫీచర్లను కూడా ఇది అందిస్తుంది.ఎయిర్ టెల్ ఎక్స్ట్రీమ్ ప్లేలోని ఇతర యాప్లలో సోనీ లివ్, లయన్స్గేట్ ప్లే, చౌపాల్, హోయ్చుయ్, ఫ్యాన్కోడ్, మనోరమామ్యాక్స్, షీమారూమీ, ఆల్ట్ బాలాజీ, అల్ట్రా, ఈరోస్లో, ఎపిక్ఆన్, డాక్యుబే మరియు ప్లేఫ్లిక్స్ వంటి అనేక ఇతర యాప్లు భాగంగా ఉన్నాయి.

# షిర్డీ సాయిబాబా దేవాలయంలో అన్నదాన నిర్వహించిన నిర్మలా కృష్ణారెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భవాని కాలనీలోగల శ్రీషిర్డీ సాయిబాబా దేవాలయంలో గురువారం నిర్మలా కృష్ణారెడ్డి తరపున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి గణేష్ జోషి వారిని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి,పి. నీలకంఠం, సి.బాల్‌రాజ్, ఎం. కృష్ణా యాదవ్, టి. ఆశోక్‌కుమార్, బి.కిశోర్ తదితరులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీషిర్డిసాయినాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# చంపాపేట్ డివిజన్ ప్రచారంలో కమలం జోరు - పతి గెలుపు కోసం సతి ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజ్గిరి ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనిధి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం దుర్గా నగర్ కాలనీ, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం దుర్గా నగర్ కాలనీ, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మల్ నగర్ కాలనీ, క్రాంతి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం, రాజి రెడ్డి నగర్ కాలనీలలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ముఖ్య అతిథులుగా ఈటల జమున పాల్గొన్నారు. జై బీజేపీ నినాదాలతో అడుగడుగున వీరాంజనేయులు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమకారుడు ,ప్రతిక్షణం అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిత్వమున్న వ్యక్తి మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అని అన్నారు. రేపు ఈటల రాజేందర్ ని గెలిపిస్తే ప్రధాని మోదీ తో మాట్లాడి మల్కాజ్ గిరి కి కావాల్సిన నిధులు అన్నీ తీసుకొస్తాడని నియోజకవర్గం డివిజన్ అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. దేశంలో రామ రాజ్య స్థాపనకై ప్రజల 500 ఏళ్ల కళ నేడు సహకార మై అయోధ్యలో రామ మందిరం గెలిచిందన్నారు. మోదీ గారికి నాలుగు వందల సీట్లు వస్తాయని ప్రజలే చెప్తున్నారని సుభిక్ష సుస్థిర ప్రశాంతమైన పాలన కోసం మరో మా రు మోదీ ని ప్రధాని చేయడానికి ఈటల రాజేందర్ ని నిండుమనసుతో ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తు ఓటేసి భారీ మెజార్టీ అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి కాలనీ వాసులు చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గోపి, ప్రవీణ్, కృష్ణ రెడ్డి, రామ, ప్రతాప్ రెడ్డి, దుర్గా నగర్ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, కాలనీ మనసులు జగన్నాథ్ రెడ్డి, బి.వెంకటేష్, పి.వెంకట్ రెడ్డి, సందీప్ కుమార్, క్రాంతి నగర్ కాలనీ అధ్యక్షులు ఆనంద్, కాలనీవాసులు నరేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, దివాకర్, అమర్, జనార్దన్, మీనా, లక్ష్మానరావు బీరప్ప, బాల్ రెడ్డి, నిర్మల్ నగర్ కాలనీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, రామిరెడ్డి, గోవర్ధన్ చారి, రాజి రెడ్డి నగర్ కాలనీ అనంతలక్ష్మి, అన్ని మన్నే శ్రీనివాస్, మధుసూదన్, రాజగోపాల్, సుదర్శన్ రెడ్డి, బిహారీ ప్రసాద్, డివిజన్ మహిళా నాయకురాలు రజిత, బిజెపి మహిళ నాయకురాలు కవిత, శైలజ, కవి లతా, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, జి.రాకేష్, చీర గణేష్, రాంపురం శ్రీనివాస్, శ్రీనివాస నాయుడు, ముత్యాల వీరారెడ్డి, జయవర్ధన్ రెడ్డి, సిల్వర్ అనిల్, కృష్ణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, కృపాకర్ రెడ్డి, శ్రీకాంత్, రాఘవేందర్ గౌడ్, తిరుపతి, వేణుగోపాల్, రాజేందర్ రెడ్డి, కృష్ణ, వినోద్, జి.రాకేష్, శ్రీధర్ గౌడ్, రాజేందర్ గౌడ్, మహేష్ గౌడ్, అంజి, శివ సిల్వర్ మల్లేష్, కోయిలకొండ సాయి, స్వామి గౌడ్, బసంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మే 13న జరిగే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

**- పదేళ్లుగా మోడీ ప్రభుత్వం చేసిన నిరంకుశ, అప్రజాస్వామిక పాలనను , అవినీతిని ప్రజలు ప్రశ్నించండి : టిపి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపు**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత పదేళ్లుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం సాగించిన ఫాసిస్టు పాలనను, ఆర్థిక విధానాలను, అవినీతిని లోక్ సభ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశ్నించాలని, మే 13 న జరగనున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని , తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపి జేఏసీ) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇచ్చారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టిపి జెఏసి) ఆధ్వర్యంలో మే 2 నుండీ మే 11 వరకూ రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించనున్న 10 రోజుల ప్రచార కార్యక్రమాన్ని గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ప్రజల నిజమైన ఆకాంక్షలను ఎన్నికలలో ప్రచారం లోకి తీసుకు రాకూడా, బీజేపీ నాయకులు, ముఖ్యంగా దేశ ప్రధాని మోడీ ముస్లిం లు, మంగళ సూత్రాలు లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, చర్చను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందని, నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రజలు నిత్య జీవిత సమస్యలతో పోరాడుతున్నారని, కానీ వీటిని పట్టించుకోకుండా, మతం, దేవుడు, ముస్లిం ప్రజల ప్రజలపై విద్వేషం పునాదిగా మోడీ ప్రచారం సాగిస్తున్నారని, దీనిని తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపు ఇచ్చారు. సమావేశంలో ప్రొఫెసర్ రమా మేల్కొటె ప్రసంగిస్తూ, బీజేపీ నాయకులు నైతిక విలువలు కూడా వ్యవహరిస్తున్నారనీ, బెంగళూర్ లోబీజేపీ భాగస్వామ్య పార్టీ నాయకుడు ఎం.పి స్త్రీలపై జరిపిన అత్యాచారాలు జుగుప్సాకరంగా ఉన్నాయనీ, అటువాటి వ్యక్తికి మోడీ ప్రచారం చేశాడని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మత సామరస్యంతో శతాబ్దాల పాటు జీవించారని , ఇప్పుడు ఆ సామరస్య వాతావరణాన్ని బీజేపీ నాయకులు విద్వేషంతో నింపుతున్నారనీ , ప్రజలు వాళ్ళ మాయలో పడకుండా ఉండాలని ఆమె కోరారు. సమావేశంలో తెలంగాణ జానసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండ రామ్ మాట్లాడుతూ.. మోడీ ఆర్థిక విధానాల వల్ల, కొబ్బయి మంది బిలియనీర్లు గా మారారని ,దేశ సమపడ దోచుకున్నారని, మిగిలిన ప్రజలు పెరడికంలో కూరుకుపోయారని, దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బాగా పెరిగిపోయాయని విమర్శించారు. ఈ సమయంలో బీజేపీ ని కేంద్రంలో మళ్ళీ



అధికారంలో రాకుండా, ప్రజలు చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపు ఇచ్చారు.

సమావేశంలో భారత్ జోడొ అభియాన్ జాతీయ నాయకులు కవిత కురుగంటి మాట్లాడుతూ, దేశమంతా ముఖ్యంగా ఉత్తర బారత దేశంలో బీజేపీ వ్యతిరేక గాలులు వీస్తున్నాయని, అందుకే మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి పూనుకుంటున్నాడని అన్నారు. దక్షిణాదిలో కూడా బీజేపీకి స్థానం లేకుండా చేయాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమం కరపత్రాలు , పోస్టర్స్, సభలు, సమావేశాలు, పత్రికా విలేఖరుల సమావేశాలు, స్థానిక ర్యాలీల రూపంలో రాబోయే పది రోజులు రాష్ట్ర మంతా జరుగుతుందని, మే 3, 4 తేదీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతుందని, మిగిలిన అన్ని జిల్లాలలో స్థానిక యాత్రలు జారుగుతాయని, అన్ని మండల కేంద్రాలలో సమావేశాలు ఉంటాయని టీపి జేఏసీ కో కన్వీనర్ లు కన్నెగంటి రవి, రవిచందర్, మైసా శ్రీనివాస్ వివరించారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిరాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ విద్యా వేత్తలు డాక్టర్ వనమాల, ప్రొఫెసర్ సుకుమార్ , అనిశెట్టి శంకర్, మహిళా రైతుల హక్కుల వేదిక నాయకులు డాక్టర్ రుక్మిణీ రావు, విరసం నాయకులు రాము, జేఏసీ కో కన్వీనర్ లు బన్నూరు జ్యోతి, విస్సా కిరణ్ కుమార్, కరుణాకర్ దేశాయి, నగర నాయకులు ముత్తయ్య , రామగిరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : కార్పొరేటర్ శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి హిల్స్ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కాసాని శ్వేత సుధాకర్ , నిజాంపేట్ 19వ వార్డు కార్పొరేటర్ కాసాని సుధాకర్ , మాజీ ఎంపిపి వెంకటేష్ ముదిరాజ్ గారు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఇంటింటీ ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. హెచ్ఎంటి హిల్స్ లో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రం అందించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో పేదల అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు దాటినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ కి వుండాలని అని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల, ప్రతినిధులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 17, 18, 19 మే 2024 తేదీలలో ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో 2వ ఎడిషన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీఐఐ యొక్క ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో దాని 2వ ఎడిషన్తో తిరిగి హైదరాబాద్లో ప్రారంభమైంది: రాష్ట్ర భాగస్వామిగా తెలంగాణ ప్రభుత్వంతో కలిసి హైదరాబాద్ లోని పచ్చని గృహాలను ఒకే చోట ప్రదర్శిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణా ప్రభుత్వం నుండి అద్భుతమైన మద్దతుతో ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ), దేశంలో గ్రీన్ బిల్డింగ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తన ప్రయత్నాలను మరింత ముందు కు తీసుకువెళుతోంది. ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీకి సంబంధించిన మీడియా సమావేశంలో ఐజీబీసీ నేషనల్ వైస్ చైర్మన్ సి శేఖర్ రెడ్డి, ఐజీబీసీ హైదరాబాద్ దాప్టర్ కో-చైర్మన్ జి. శ్రీనివాస్ మూర్తి ప్రసంగించారు. ఐజీబీసీ డిప్యూటీ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ ఎంఆనంద్, ఐజీబీసీ సీనియర్ కౌన్సెలర్ సందీప్ వుల్లికంటి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐజీబీసీ తన రెండవ ఎడిషన్ ఐజిబిసి గ్రీస్ ప్రాపర్టీ షోను హైదరాబాదులోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో 17, 18, 19 మే 2024 తేదీలలో ఉదయం 10 నుండి రాత్ర 8 గంటల వరకు నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం సుస్థిరత కోసం నిలకడతో కూడిన నిబద్ధతను ప్రదర్శించింది. రాష్ట్రవ్యాప్తంగా హరిత కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ముందుంది. ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షోను ఆమోదించడం ద్వారా ప్రభు త్వం తన పౌరులకు పచ్చని, మరింత సుస్థిరమైన భవిష్యత్తును పెంపొందించాలనే తన దృష్టిని బలోపేతం చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ, వనరుల పరిరక్షణ అనే రాష్ట్ర ప్రభుత్వ విస్తృత లక్ష్యాలకు అనుగుణంగా ప్రజల్లో ఈ విషయంపై అవగాహన కల్పించడం, గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అనుసరించడాన్ని ప్రోత్సహించడం ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం లక్ష్యం. ది కీ టు ఎ గ్రీన్ ఫ్యూచర్' ప్రధానాంశంగా నిర్వహించే ఐజీబీసీ గ్రీన్ ప్రాపర్టీ షో ప్రజలను వారి పిల్లలు, రాబోయే తరాలకు సుస్థిరమైన భవిష్యత్తును పొందేందుకు గ్రీన్ హోమ్లను కొనుగోలు చేయాల్సిందిగా ప్రో త్సహిస్తుంది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిరమైన అభ్యాసాల గురించి వినూత్నంగా ఆలోచించేలా ప్రజలను ప్రోత్సహించడం ఈ చొరవ లక్ష్యం. ఇది అనేక ప్రయోజనాలను కూడా హైలైట్ చేస్తుంది లివింగ్ కమ్యూ నిటీలో ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపడం, ఖర్చు మరియు ఇందన ఆదా, సహజ వనరుల సమర్ధవంతమైన వినియోగం పరంగా ఇతర సుస్థిరమైన ప్రయోజనాలు- నీరు, గాలి, పగటి వెలుతురు, వ్యర్థాల నిర్వహణ మొదలైనవి. హైదరాబాద్ పౌరులు చూపిన ఆసక్తి కారణంగా గత కొన్ని సంవత్స రాలుగా హైదరాబాద్ గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్టుల పరంగా ఎంతగానో మార్పు చెందింది.

# బ్రాహ్మణులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి..



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ; తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లె శ్రీనివాస్ కమిటీ సభ్యులు , తెలంగాణ ఐటి మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారిని , మాజీ కేంద్ర మంత్రి శ్రీ సముద్రాల వేణుగోపాల చారి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ లో సేవలందిస్తున్న బ్రాహ్మణ అభ్యర్థులకి, వివిధ కార్పొరేషన్ లలో నామినేటెడ్ పదవులు అందించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు గారు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకి పూర్తి సహకారం అందిస్తామని మునిపల్లె శ్రీనివాస్ తెలియజేశారు. కార్యక్రమంలో రఘునందన్, నాగరాజు, భాస్కరమూర్తి, .సుబ్బారావు, మంగురాఘవరావు, శ్రీనివాస్ రావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ వెల్లడించారు. భారత ఎన్నికల కమిషన్ కు చెందిన సీనియర్ డిప్యూటీ సిఈఓ నితీష్ వ్యాస్ న్యూ ఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు ఎన్నికల జనరల్, పోలీస్ వ్యయ పరిశీలకులు రిటర్నింగ్ అధికారులతో పాటు రాష్ట్ర సిఈఓ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ లు ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీచేస్తున్నట్లు, హోమ్ ఓటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎండ తీవ్రత కు గురికాకుండా షామియానా(టెంట్) త్రాగు నీరు, లైటింగ్, ఫ్యాన్స్, పోలింగ్ అసిస్టెంట్ బూత్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్, పోలింగ్ అధికారులు ర్యాండమైజేషన్, సప్లమెంటరీ బ్యాలెట్ యూనిట్, ర్యాండమైజేషన్ ప్రక్రియ ను పూర్తి చేయనున్నట్లు పోలింగ్ అధికారుల రెండో దశ ట్రైనింగ్, హోమ్ ఓటింగ్ లో పాల్గొనే పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వివరించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సెక్యూరిటీ ప్లాన్ పోలింగ్ స్టేషన్ లో బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ హైదరా బాద్ ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల నియమావళి ననుసరించి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు, ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలు తనిఖీలు పెద్ద యెత్తున చేపట్టినట్లు పట్టు కొని సీజ్ చేసిన నగదు ఆధారాలు ఉన్న వాటికి. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా రోజు వారీగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా విచారణ చేసి నగదు విడుదల చేస్తున్నట్లు డిఇఓ తెలిపారు. ఓటరు టర్న్ ఔట్ కోసం విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోసం సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంట్ జనరల్ పోలీస్, వ్యయ పరిశీలకులు నియోజకవర్గంలో చేసిన ఏర్పాట్లను వివరిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కూడా ఏర్పాట్ల పై వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సికింద్రాబాద్ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ సరోజ్ కుమార్, శ్రీవిద్య, పోలీస్ పరిశీలకులు శశాంక్ ఆనంద్, సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యయ పరిశీలకులు అమిత్ శుక్లా, సెంతిల్ కుమార్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గం జంగమ్మెట్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కె.మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత బుధవారం చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలోని జంగమ్మెట్ డివిజన్‌లోని పలు బస్తీల్లో పాదయాత్ర నిర్వహించి, ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. అనంతరం ఆమె బస్తీవాసులనుద్దేశించి మాట్లాడుతూ పాత బస్తీల్లో మజ్లీస్ పార్టీ పాలనలో పాతబస్తీ అభివృద్ధికి నోచుకోలేదని, ఒకవేళ తనను గెలిపిస్తే తప్పకుండ మజ్లీస్ పార్టీ నేతల అక్రమాలను,అవినీతిని బట్టబయలు చేస్తానని ఆమె చెప్పారు. మతం పేరుతో మజ్లీస్ పార్టీ ఓట్లను దండుకుని హిందూవుల బస్తీలను పట్టించుకోలేదని,ఈసారి మజ్లీస్ పార్టీకి ముస్లీంల్లోసైతం వ్యతిరేకతలు వస్తున్నాయని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోదీకే : కొండా విశ్వేశ్వర్ రెడ్డి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. గురువారం ఆయన శేరిలింగంపల్లి నియోజకవర్గం, నల్లగండ్ల లోని లక్ష్మి విహార్ ఫేస్ 1, హుడా ట్రేడ్ సెంటర్, ఎంఐజి కాలనీతో పాటు పలు పార్కుల్లో మార్నింగ్ వాకింగ్ నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. అయితే శేరిలింగంపల్లి ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృద్ధి పథంలో నడిపించొచ్చని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి మండలంలో ఇంటింటి ప్రచారం

### మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న మూడు చింతలపల్లి మండలంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ,మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూరి రాజు,మూడు చింతలపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్,బుద్ధి అంజన్న, బాలరాజు ,గౌస్ పాషా, బిక్షపతి, ఎడ్ల సుధాకర్ రెడ్డి, నీరజ్ గౌడ్ మురళి గౌడ్, శ్రీకాంత్,సత్యనారాయణ, బల్వంత్ రెడ్డి,అంజయ్య ,శ్రీనివాస్, చారి ,నాగరాజు ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు పాల్గొన్నారు. అనంతరం శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

# మోడీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్ రద్దు చేయడం ఖాయం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రధాన మంత్రి నరేంద్రమోడీ చెప్పే గ్యారంటీ అంటే మరోసారి దేశ ప్రజలను మోసం చేయడమేనని టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తో పాటు రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టి పిసిసి ప్రతినిధి జక్కిడి ప్రబాకర్‌రెరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కార్పోరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సుజాత నాయక్, గజ్జి భాస్కర్ యాదవ్ లతో కలిసి మధు యాష్కి గురువారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు ఎత్తివేయడం జరుగుతుందని ఆరోపించారు. పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. మోఢీ ఇచ్చిన హామీలన్నింటిని విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని 75 లక్షల రూపాయల నల్లధనం తీసుకొస్తానన్న మాట నీటి మూటలయ్యాయన్నారు. 57 లక్షల కోట్ల రూపాయలు ఉన్న అప్పును 180 లక్షల కోట్లకు తీసుకెళ్లాడని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనను మెచ్చి ఇతరపార్టీల నుండి భారీగా కాంగ్రెస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణ నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి, బీఆర్ఎస్ కలిసి వస్తున్నాయని వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. వనస్థలి పురం అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి ః రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వనస్థలిపురం డివిజన్ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎంతో ఆకర్షణీయమన్నారు. నాపై కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఇది తగడని ఆయన పేర్కొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మోత్కుపల్లి చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కాంగ్రెస్ వాడినని చెప్పుకుంటూ బిజెపి పార్టీకి మద్దతు ఇస్తున్న మందకృ్ాఎష్ణతో కలిసి మాదిగలకు టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ అన్యాయం చేసిందని పార్టీకి వెన్నుపోటు పొడిచే చర్యలకు పాల్పడుతున్న సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అవాకులు చవాకులు పేలుతున్న మోత్కుపల్లి నర్సింహులు ,తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులుగా మోత్కుపల్లి ని గౌరవిస్తున్నామని, కానీ తన మాటలే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయనున్నాయని ఆవేదన చెందారు. కొత్తగా పార్టీలో చేరిన మోత్కుపల్లికి పార్టీ సిద్ధాంతాలు తెలవకుండా.. ఇష్టాను రీతిగా పార్టీపై తన అక్కసోను వెళ్ళ గక్కడం క్షమించరాని నేరం అవుతుందని అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు సముచిత స్థానాన్ని కల్పించిన పార్టీ, లోక్సభ ఎన్నికల్లో జరుగుతున్న హోరాహోరీ పోరులో గెలువు గుర్రాలకే అధిష్టానం టికెట్లు ఇచ్చిన విషయాన్ని తెలుసుకోవాలని చెప్పారు. పార్టీలో చేరిన ఐదు నెలలకే తను అనుకున్న కోరిక నెరవేరనందుకు ,మాదిగ జాతికే అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేయటం చేతగానితనమవుతుందని ప్రకటించారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో దళిత వర్గానికి చెందిన నాయకులు ,అధిష్టాన నిర్ణయానికి లోబడి పార్టీ కోసం పని చేస్తుంటే ... కొత్తగా వచ్చిన మోత్కుపల్లి నరసింహులు వారిని రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తూ, ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూరేలా ప్రవర్తించడం సిగ్గుచేటుగా అనిపిస్తుందనీ ధ్వజమెత్తారు. మాదిగ జాతిలోని ఉపకులానికి చెందిన కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కేటాయించడం ఏ విధంగా అన్యాయమవుతుందని ప్రశ్నించారు. మాదిగ జాతిలోని ఉపకులాలకి చట్టసభల్లోకి అడుగుపెట్టే అర్హత వారికి లేదా అని అన్నారు. గత 30 ఏళ్లుగా మాదిగ జాతి ,అందులోని ఉపకులాల అభివృ్ాఎద్ధి కోసం పని చేస్తున్న మందకృ్ాఎష్ణ మాదిగ కూడా ఉపకులాల గొంతు నొక్కే పనికి పూనుకోవడం మాదిగ జాతి పట్ల తనకున్న అంకిత భావం ఎలాంటిదో ఈ సమయంలో బయట పడుతుందని అన్నారు. కడియం శ్రీహరి టిడిపిలో, మోత్కుపల్లి తో కలిసి పని చేసినప్పుడు గుర్తుకురాని కులం కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడే ఎందుకు వివాదాస్పదమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని మాదిగ జాతి నాయకులు రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల గెలువు కోసం పని చేస్తుంటే ,మోత్కుపల్లి మాత్రం బిజెపి పార్టీకి మద్దతు ఇచ్చిన మంద కృ్ాఎష్ణతో కలిసి ఉద్యమాలు చేస్తానని ప్రకటించడం సిగ్గుచేటుగా ఉందన్నారు. కనుక మోత్కుపల్లి ఇప్పటికైనా పార్టీ భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న రేవంత్ రెడ్డి పై నోటికి వచ్చినట్టు మాట్లాడటం మాని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా పార్టీ గెలువు కోసం పాటుపడాలని హితవు చెప్పారు. ఈనెల 4న బీసీలు, మందకృ్ాఎష్ణ మాదిగ తో కలిసి నగరంలో చేపడతానన్న దీక్ష, ధర్నాలను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే బేషరతుగా పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరి మందకృ్ాఎష్ణతో కలిసి ఆ పార్టీ కోసమైనా పనిచేయాలని చెప్పారు. అంతేగాని కాంగ్రెస్ పార్టీ నాయకుడిని అని చెప్పుకుంటూ .. పార్టీకి నష్టం జరిగే పనులు చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ వాదులుగా తాము సహించమని విక్రమ్ యాదవ్ స్పష్టం చేశారు.

# దేశం మొత్తం మోదీ వెంటే : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలు నరేంద్ర మోడీ వెంట ఉన్నారన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీతారెడ్డి. ఆమె హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ లో ప్రజ్ఞ భారతి సంస్థ నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ దేశంలోని రైతులు, యువకులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారని తెలిపారు. దేశాభివృ్ాఎద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసిన నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రజలు ఏర్పడిందని ఆ విశ్వాసమే మరోసారి ఆయనను దేశానికి ప్రధానిని చేయబోతుందని ఆమె చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోను ఈసారి భారతీయ జనతా పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల ప్రజలందరికీ సంపూర్ణ విశ్వాసం ఏర్పడిందని ఆమె వెల్లడించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత శాంతను గుప్తా నేను వివరించగా.. గోపాల్ రచించిన '101, ' పుస్తకం పై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, కరుణా గోపాల్, శంతను గుప్త, పుస్తక రచయిత; ప్రజ్ఞాభారతి సంస్థ ఫౌండర్ హనుమాన్ చౌదరి, ప్రజ్ఞభారతి అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, రఘు పాల్గొన్నారు.

# కుల, మత, ప్రాంతీయ బేధాలకు అతీతంగా మద్దతు మోదీకే : కొండా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారుచేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. గురువారం ఆయన శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లిలో ప్రచారంలో భాగంగా మార్వాడీ సమితి సభ్యులతో కలిసి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మరోసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. అయితే లింగంపల్లి ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృ్ాఎద్ధి పథంలో నడిపించొచ్చని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# గీతమ్‌లో బాలల వేసవి శిబిరం



హైదరాబాద్, మేజర్ న్యూస్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని హాస్పిటాలిటీ విభాగం 6 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం వేసవి శిబిరాన్ని రూపొందించింది. ఇది గీతమ్ లో ఉద్యోగం చేస్తూ, వేసవి సెలవుల కాలంలో పనిచేసే. తల్లిదండ్రులకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుని ఏర్పాటు చేస్తున్నారు. ఇది సెలవులలో బాలలను వినోద భరితంగా ఉంచడానికి రూపొందించిన కార్యక్రమం .ఈ వేసవి శిబిరంలో క్రీడలు, కళలు, చేతిపనులు, సంగీతం, నృ్ాఎత్యం, పుస్తక పఠనం, చలనచిత్ర ప్రదర్శనతో సహా అనేక రకాల ఇండోర్, అవుట్ డోర్ కార్యకలాపాలను నిర్వహించనున్నారు.

పాఠశాల మూసివేత సమయంలో ఉద్యోగులు తరు పిల్లలను చూసుకోవడం సవాలుగా ఉంటుందని. గుర్తించిన హాస్పిటాలిటీ విభాగం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ఆసక్తి ఉన్న గీతం ఉద్యోగులు, తను పిల్లల పేర్ల నమోదు, ఇతర్రతా సమాచారం కోసం డైరెక్టర్ ఆఫ్ హాస్పిటాలిటీ, గీతం, హైదరాబాద్ ను సంప్రదించాలని సూచించారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం : కార్పొరేటర్ రాగం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ ఆరంభ టౌన్ షిప్ లో బీఆర్ఎస్ పార్టీ తరవున డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ సమక్షంలో టౌన్ షిప్ వాసులతో చర్చించి నూతన కమిటీని గురువారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆరంభ టౌన్ షిప్ కన్వీనర్ గా బసవయ్య, కో కన్వీనర్లు గా షఫీ, కుటుంబ రావు లను ప్రకటించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆరంభ టౌన్ షిప్ అభివృ్ాఎద్ధి, మౌలిక సదుపాయాలకు సాయి శక్తుల కృ్ాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేద్దామని... ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మేజరిటీ తో గెలిపించుకోవాలని కార్పొరేటర్ రాగం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆరంభ టౌన్ షిప్ కన్వీనర్ బసవయ్య, కో కన్వీనర్లు షఫీ, కుటుంబ రావు, మెంబర్లు రామ్ భూపాల్ రెడ్డి, వార్డ్ మెంబెర్ శ్రీకళ, సుధాకర్, వెంకటేష్, రామ్ రెడ్డి, నరసింహ రావు, శ్రీనివాస్ కుమార్, అంజన్న, విద్యాసాగర్, ఆశ్రఫ్, జనార్దన్, మాధురి తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్జీవన్ ఫైనాన్షియల్ విలీన పథకానికి రికార్డు నేడే ఆఖరు

UJJIVAN
SMALL FINANCE BANK

హైదరాబాద్ మేజర్ న్యూస్ : విలీన పథకానికి రికార్డు తేదీని ఖరారు చేసిన ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ విలీన పథకంలో పేర్కొన్న విధంగా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ యొక్క పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లను జారీ చేయడానికి మరియు కేటాయించడానికి ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 03 మే 2024 రికార్డు తేదీని నిర్ణయించింది.

# అర్బన్ వర్క్ తన క్రొత్త ఫ్లెక్సీ స్పేస్ కేంద్రాన్ని హైదరాబాదులో వారి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రూపకల్పనతో ప్రారంభిస్తోంది

## - అర్బన్ వర్క్ యొక్క క్రొత్త కార్యాలయం హై టెక్ సిటి లో 50,000 చదరపు అడుగులకన్న ఎక్కువ విస్తరణతో 900 మంది కూర్చొనేలా ఉండబోతుంది.



హైదరాబాద్, మేజర్‌న్యూస్:: అర్బన్ వర్క్, ఫ్లెక్సీ స్పేస్ పరిశ్రమలో ఒక ముదంజలో ఉన్న పేరు, వీరు తమ కొత్త కేంద్రాన్ని రహేజా మైండ్ స్పేస్, హై టెక్ సిటీ హైదరాబాద్ లో ప్రారంభించారు ఈ అత్యాధునిక వర్క్ స్పేస్ 50,000 చదరపు అడుగులు వ్యాపించి 900 మందికి కూర్చొనే సౌకర్యం కలిగిస్తుంది ఈ చొరవ 50, 500 మధ్య ఉద్యోగుల సంఖ్య గల విస్తృత శ్రేణి సంస్థలకు సేవలందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ యొక్క ట్రాక్ రికార్డ్ కు అనుగుణంగా, ఈ కొత్తగా ప్రారంభించిన ఈ కేంద్రం నేటి వ్యాపారాలు, నిపుణుల విభిన్న అవసరాలను తీర్చగల చురుకైన పని వాతావరణాలను అందించడానికి అర్బన్ వర్క్ యొక్క నిబద్ధతను సూచిస్తుంది. ఈ రూపకల్పన ఒక ఆధునాతనతో కూడిన సాధారణత్వం కలిగి కార్యశీలతకు పొందికకు ప్రాధాన్యం ఇస్తుంది. ఇందులోకి ప్రవేశించినప్పుడు, లాంజ్ లోని విభిన్న భాగాలకు పైకప్పు ఒక స్పష్టమైన గైడ్ గా ఉపయోగపడుతుంది, ఇందులో చెక్క పలకలు లైటింగ్ తో సమ్మిళితమై ప్యాంట్రీ, కేఫ్, ఆటల ప్రదేశానికి సమర్థవంతమైన మార్గాలను నిర్దేశిస్తుంది పైకప్పు యొక్క వివరణాత్మక ఆర్కిటెక్చర్ పై దృష్టి నిలిపేలా నేలను ఉద్దేశ్యపూర్వకంగా తక్కువగా చూపడం జరిగినది. వస్తువులకు, అప్ హోల్స్ట్రీకి ఒక ప్రొఫెషనల్, మెరుగైన వాతావరణం సృష్టించడానికి ఎత్తి కనపడని రంగుల కలయికను ఉపయోగించడం జరిగింది. మూలలలో ఉంచబడిన ఆర్ట్ ఫ్రేమ్‌లు కారిడార్ వెంబడి స్తంభాల అమరికకు పరిపూర్ణతను ఇస్తాయి, దీనివలన క్రమబద్ధీకరించబడిన ప్రవాహాన్ని సులభతరం చేసి వీక్షకులను ఆర్ట్ వర్క్‌ను వ్యవస్థీకృత పద్ధతిలో చూడడానికి అనుమతించి, ఆ ప్రాంతానికి ఒక కార్పొరేట్ వాతావరణాన్ని పెంపొందింపజేస్తుంది. హైదరాబాద్‌లో మార్కెట్ పోకడలు, వ్యవస్థాపక అభివృద్ధి అవకాశాల దృష్ట్యా, ఈ వర్క్ స్పేస్ అర్బన్ వర్క్ యొక్క భవిష్యత్ ఆలోచనా ప్రణాళిని సూచిస్తుంది 2023 నాటికి, హైదరాబాద్ యొక్క ఫ్లెక్సీ స్పేస్ మార్కెట్ భారతదేశంలో మొత్తం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ డొమైన్ వ్యాప్తిలో 6% వాటాను కలిగి ఉంది. అంతేకాక, ఒక పరిశ్రమ నివేదిక ప్రకారం, భారతీయ ఫ్లెక్స్ స్పేస్ మార్కెట్ 2026 నాటికి 80 మిలియన్ చదరపు అడుగుల స్థాయికి చేరుకుంటుందని భావిస్తున్నారు. కనుక, రాబోయే రెండు సంవత్సరాల్లో, ఆఫీస్ రియల్ ఎస్టేట్ మార్కెట్ యొక్క ఈ విభాగం మొత్తం గ్రేడ్ ఎ కార్యాలయ ప్రదేశంలో 9-10% ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ప్రాంతంలోని ప్రధాన సెకండరీ బిజినెస్ డిస్ట్రిక్ట్‌ను లక్ష్యంగా చేసుకొనే ఉద్దేశ్యం తో ఈ ప్రాజెక్ట్ యొక్క స్థానాన్ని వ్యూహాత్మకంగా ఎంచుకోవడం జరిగింది. కనెక్టివిటీ సౌకర్యాలు, నివాస ప్రాంతాలకు సామీప్యత మరియు భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాలను విస్తరించే సామర్థ్యాన్ని బట్టి, దేశం యొక్క ఫ్లెక్స్ స్పేస్ అవసరాలలో ఎస్ బిడిలు ప్రధాన భాగాన్ని కలిగి ఉండడం గమనార్హం. అవెండస్ తాజా నివేదిక ప్రకారం, హైదరాబాద్ సౌకర్యవంతమైన వర్క్ స్పేస్ పరిష్కారాల కోసం అభివృాఎద్ధి చెందుతున్న కేంద్రంగా అవతరించి, 2015 నుండి 2023 4 వ త్రైమాసికం వరకు 59.1% నికర శోషణ రేటుతో ప్రపంచంలోని ఇతర నగరాలను అధిగమించింది. నగరంలో కార్యాలయ అద్దెలు 2015 నుండి వార్షిక ప్రాతిపదికన 5% చొప్పున పెరిగి, ప్రపంచ మార్కెట్లతో పోల్చితే పోటీ పడే ధరలో ఉన్నాయి. 2022లో జిసిసిఎస్ లీజుకు తీసుకున్న 75% కార్యాలయాలు, ప్రముఖ ఐటి హబ్ లుగా ఉన్న బెంగళూరు మరియు హైదరాబాద్ లలో ఏర్పాటు చేయబడ్డాయి, ఇది ఆ నగరాల ప్రపంచ సాంకేతిక ప్రాముఖ్యతను ఎత్తి చూపుతుంది . 2020-2022లో లీజుకు తీసుకున్న మొత్తం సీట్లలో 22% గా ఉన్న హైదరాబాద్ యొక్క ఫ్లెక్స్ వర్క్ స్పేస్ డిమాండ్ 2023 నాటికి 8% పెరిగింది, ఇది 2020 లో 35,500 సీట్ల నుండి 2023 లో 1,67,700 కు పెరిగింది. హైదరాబాద్ యొక్క ఫ్లెక్సీ స్పేస్ వ్యాప్తి రేటు 6.2% వద్ద ఉంది, ఇది గణనీయమైన వృద్ధి సామర్థ్యాన్ని సూచిస్తుంది. గ్రేడ్ ఏ కార్యాలయ ప్రదేశం 122+ మిలియన్ చదరవు అడుగులుగా ఉండి , నికర శోషణ 1 2020 లో 0.9 మిలియన్ చదరవు అడుగుల నుండి 4 2023 లో 2.8 మిలియన్ చదరవు అడుగులకు పెరిగింది. డిమాండ్‌ను పెంచేవాటిలో ప్రధానమైనవి, టెక్ సెక్టార్ (45%), (15%), ఫ్లెక్స్ స్పేస్‌లు (10%) స్టార్ట్ అప్ కార్యక్రమాలు వృద్ధి చెందుతున్నందువలన, ఒక బలమైన టెక్ పర్యావరణం ఉన్నందువలన, హైదరాబాద్ యొక ఫ్లెక్సీ వర్క్ స్పేస్ పరిశ్రమ నిరంతర వృద్ధికి లోనుకానున్నది గణాంకాల ద్వారా సూచించబడిన సానుకూల అమ్మకాలు మరియు ఆవిష్కరణ



గణాంకాలు, స్థిరమైన ధర పెరుగుదల , పెరుగుతున్న లావాదేవీల సంఖ్యలు మరియు స్థిరమైన అద్దె వృద్ధి రేట్లు గుర్తించబడిన స్థితిస్థాపక మరియు క్రమంగా అభివృద్ధి చెందుతున్న ఫ్లెక్సి స్పేస్ ల్యాండ్ స్కేప్ వంటివి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అభివృాఎద్ధి చెందిన వర్క్ స్పేస్ పరిష్కారాలను అందించడం ద్వారా వ్యాపారాల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి అర్బన్ వర్క్ వంటి ప్రొవైడర్ లకు మార్గం సుగమం చేస్తుందిఅర్బన్ వర్క్ సహ వ్యవస్థాపకుడు మరియు సిఇఒ అనుజ్ మునోత్ మాట్లాడుతూ, రహేజా మైండ్ స్పేస్ లో మా కేంద్రాన్ని ప్రారంభించడంతో అర్బన్ వర్క్ యొక్క చురుకైన వర్క్ స్పేస్ సామాజిక భావన యొక్క విలక్షణమైన మిశ్రమాన్ని హైదరాబాద్ కు తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది. డైనమిక్, అనుకూలమైన వాతావరణం కోసం వెతుకుతున్న నిపుణులు, వ్యాపారాలకు ఈ ప్రపంచ స్థాయి వర్క్ స్పేస్ అనువైన ప్రదేశంగా మారుతుంది. ఆధునిక సంస్థను నడపడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు గల మౌలిక సదుపాయాలు నిర్మించడానికి మేము అన్ని ప్రయత్నాలు చేశాము ప్రముఖ టెక్ హబ్‌లలో ఒకటిగా, హైదరాబాద్ వృద్ధి చెందే అవకాశం ఉంది, తద్వారా ఫ్లెక్సీ స్పేస్ డిమాండ్, ముఖ్యంగా బహుళజాతి కంపెనీలనుండి పెరుగుతుంది. మేము ఈ అభివృద్ధిలో భాగం పంచుకోవాలనుకుంటున్నాము

**అర్బన్ వర్క్ గురించి ..** అర్బన్ వర్క్ పూణే, ముంబై, ఢిల్లీ, గుర్గావ్ హైదరాబాద్ కోల్ కతా అంతటా ప్రీమియం మరియు స్థిరంగా నిర్మించిన ఎంటర్ ప్రైజ్-నిర్వహించే వర్క్ స్పేస్ లను అందిస్తుంది, ఇవి క్లయింట్ అవసరాలకు సరిపోయేలా టెక్-అనుకూలించిన , సౌకర్యవంతమైన చేతితో రూపొందించిన ప్రీమియం స్పేస్‌లు డెలాయిట్, క్యారియర్, రైజ్, 3, ఏథర్, షిండర్, జనరల్ ఇన్సూరెన్స్, అనేక ఇతర ఉత్తమ కంపెనీలతో, అర్బన్ వర్క్ ప్రీమియం క్లయింట్-కేంద్రీకృత ఫ్లెక్స్ ఆపరేటర్‌గా ఖ్యాతిని సంపాదించింది.

# కృష్ణాదిశేషుకు ప్రతిష్టాత్మకమైన దాసరి సేవా రత్న అవార్డు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రతిష్టాత్మకమైన దాసరి ఫిలిం అవార్డ్ 2024 ను కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు అందుకున్నారు. జూబ్లిహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన దాసరి ఫిలిం అవార్డుల 2024 కార్యక్రమంలో ప్రముఖ నటులు మురళీమోహన్, కవిత, రోజారమణి, ప్రముఖ నిర్మాత సి కళ్యాణ్, ప్రముఖ దర్శకులు రేలంగి న రసింహరావు తదితరుల చేతుల మీదుగా దాసరి సేవా రత్న ఫిలిం 2024 అవార్డును వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు అందుకున్నారు. కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా సేవలు అందిస్తున్న కృష్ణాదిశేషు వృత్తిరీత్యా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాలో డివిజన్ ఇంజనీరుగా పదవీ విరమణ తరువాత పూర్తి సమయాన్ని ప్రముఖ దినపత్రికలలో ఇల్లు కట్టుకోవడంలో సాధక బాధకాలు ఇంజనీరింగ్ వాస్తుకు సంబందించిన వ్యాసాలతో పాటు సామాజిక అంశాలు రాస్తు పాఠకులకు సుపరిచితులు. ప్రసాద్ ల్యాబ్స్ జూబ్లిహిల్స్ లో జరిగిన కార్యక్రమంలో సినిమా సేవ కళారంగాలలో ప్రతిభ గల వారికి మా అసోసియేషన్ తెలుగు ఫిలిం ఛాంబర్ తెలుగు దర్శకుల సంఘం, తెలుగు నిర్మాతల మండలి ఆధ్వర్యంలో అవార్డులను ప్రధానం చేశారు.

# కార్వాన్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః మజ్లీస్ పార్టీ అధినేత,హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ బుధవారం సాయంత్రం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తోకల్సి ఏన్నికల ప్రచారం నిర్వహించి, డివిజన్‌లోని మహబూబ్ కాలనీ,ఇక్రా స్కూల్,రూహీ హోటల్,రబియా మజీద్,మోయిన్ పహిల్వాన్‌లైన్,ఫ్రూట్ బాబా లేన్,తాళ్ళగడ్డ,తాలీం అమ్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికివెళ్ళి పాదయాత్రచేసి, ఓటర్లను కల్సి వచ్చే ఏన్నికల్లో పతంగ్ గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బి.జె.పి.,కాంగ్రెస్ పార్టీలను ఏమాత్రం నమ్మవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఎం. స్వామి యాదవ్‌తోపాటు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్తీలో రోడ్ షోలో పాల్గొన్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం అభ్యర్థి కె. మాధవి లతకు మద్ధతుగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బుధవారం సాయంత్రం పాత బస్తీలో రోడ్డు షోను నిర్వహించి,ఏన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ రోడ్ షోలో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌తోపాటు పార్టీ జాతీయ నాయకులు,రాష్ట్ర సీనియర్ నాయకులు,నగర సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు బ్రహ్మరథం పట్టారు.

# కె.సి.ఆర్.చేపట్టిన పథకాలను చూసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలి : బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ జాంబాగ్ డివిజన్‌లోని పలుబస్తీల్లో పాదయాత్ర చేసి, ఇంటింటికివెళ్ళి బి.ఆర్.ఎస్. పాలనలో చేపట్టిన అభివృద్ధి పథకాలు,సంక్షేమ పథకాల గురించి స్థానిక ఓటర్లకు వివరించారు. బి.జె.పి.,కాంగ్రెస్ పార్టీలను ఏమాత్రం నమ్మవద్దని,ఆ పార్టీకి ఓటువేసి మురిగిపోతాయని,కారు గుర్తుకు ఓటువేస్తే,బి.ఆర్.ఎస్. పాలనలో ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల పిల్లల కోసం

# రెండు అవేక్షా డే కేర్ సెంటర్‌లు ప్రారంభం

- భారతదేశం అంతటా 100 అవేక్ష డే కేర్ సెంటర్లను తెరవనుంది
- ధనవంతులు, సంపన్నులు, వైట్ కాలర్ కార్మికులు అద్భుతమైన డేకేర్ కేంద్రాలను కలిగి ఉన్నారు.
- కొన్ని ఐటీ కంపెనీలు తమ పని ప్రదేశంలో డేకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాయి..అప్పుడు పేద భవన నిర్మాణ కార్మికుల, పారిశ్రామిక కార్మికుల సంగతేంటి? వాటికి డే కేర్ సెంటర్లు సమాధానం.





హైదరాబాద్, మేజర్‌న్యూస్: బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల పిల్లల కోసం రెండు అవేక్షా డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేట్ గ్రామంలో మై హోమ్ అపాస్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లో ఒకటి ప్రారంభించబడింది. మరొకటి సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని మన్మోల్ గ్రామంలోని విపిన రెసిడెన్షియల్‌లో ఉంది.మై హోమ్ అపాస్ సెంటర్ను మాస్ మ్యూచువల్ ఇండియా హెడ్ రవికిరణ్ తంగిరాల, ప్రోగ్రెస్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వీపీ రంగారెడ్డి, .. శ్రీనివాస్ రావు, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, మై హోమ్ కన్స్ట్రక్షన్స్ ప్రై. లిమిటెడ్ ప్రారంభించారు.మై హోమ్ విపిన కేంద్రాన్ని మై హోమ్ కన్ స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ జె.రామురావు, మేఘనరావు, మేరు ఇంటర్నేషనల్ స్కూల్స్ వ్యవస్థాపక డైరెక్టర్ ప్రారంభించారు. సభ్యులు ఉమా ఘూర్కా, మధు త్యాగి, ఆర్తీ పాటిల్, జ్యోత్సనా చెరువు, రామ తిరుమారెడ్డి, దర్పణ, ప్రకృతి రావు తదితరులు పాల్గొన్నారు.ఈ రెండు కేంద్రాలు నిర్మాణ కార్మికుల కోసం ప్రారంభించబడినాయి. ఇవి రెండవ మరియు మూడవ డే కేర్ సెంటర్లు. మొదటిది ఈ సంవత్సరం ప్రారంభంలో మై హోమ్ నిషాదాలో ప్రారంభించబడింది.ఏ నిర్మాణ ప్రాజెక్టుకైనా నిర్మాణ కార్మికులే వెన్నెముక అని రామురావు అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు క్రెష్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో పడ్డాం. మేము ఈ కారణానికి లోతుగా కట్టుబడి ఉన్నాము. భారతదేశం అంతటా 100 కేంద్రాలను తెరవాలనుకుంటున్నామని కోవే తెలిపిందని, అయితే తెలంగాణలోనే 100 కేంద్రాలు అవసరం కావచ్చునని రాము రావు అభిప్రాయపడ్డారు. వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో నిర్మాణ కార్మికుల పిల్లల కోసం డే కేర్ సెంటర్లను ప్రారంభించిన మొదటి రియల్ ఎస్టేట్ కంపెనీ. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ జె.మేఘనరావు తెలిపారు. ఇది ఉచిత సేవ. మేఘన మేరు ఇంటర్నేషనల్ స్కూల్ పాఠ్యాంశాల రూపకల్పనలో అవేక్షతో కలిసి పనిచేయాలని తన కోరికను కూడా వ్యక్తం చేసింది. రవికిరణ్ తంగిరాల మాట్లాడుతూ అవేక్ష డే కేర్ సెంటర్ ఒక అద్భుతమైన చొరవ అని, పారిశ్రామిక కార్మికులకు సాధికారత కల్పించడంలో ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ విషయంలో చేస్తున్న కృషిని రంగారెడ్డి కూడా అభినందించారు. ప్రపంచమంతా మహిళా సాధికారత గురించి మాట్లాడుతుండగా మహిళలు ఇతర మహిళలకు సాధికారత కల్పిస్తున్నారని తెలుసుకోవడం చాలా అద్భుతంగా ఉందని శ్రీనివాసరావు అన్నారు. ఇండియా ఇప్పటివరకు వివిధ పరిశ్రమలలో 12 అవేక్ష డే కేర్ సెంటర్లను ప్రారంభించింది. ఇప్పుడు రెండు కేంద్రాల జోడింపుతో మొత్తం కౌంట్ 14కి చేరుకుంది. మొదటి దశలో మొత్తం 20 కేంద్రాలను తెరవాలని లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్తులో ఇది భారతదేశం అంతటా 100 కేంద్రాలను తెరవాలనుకుంటున్నట్లు వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన ఉమా గూర్ఖా తెలిపారు. ధనవంతులు, సంపన్నులు, వైట్ కాలర్ కార్మికులు అద్భుతమైన డేకేర్ కేంద్రాలను కలిగి ఉన్నారు. కొన్ని ఐటీ కంపెనీలు తమ పని ప్రదేశంలో డేకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాయి. అప్పుడు పేద భవన నిర్మాణ కార్మికుల, పారిశ్రామిక కార్మికుల సంగతేంటి? వాటికి డే కేర్ సెంటర్లు సమాధానం.అవేక్ష అనేది కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ( ఇండియా ) ద్వారా ప్రారంభించబడిన జాతీయ ప్రాజెక్ట్ మరియు ఇది కేవలం తెలంగాణకే పరిమితం కాదు. తెలంగాణలో 20 కేంద్రాలను పూర్తి చేసిన తర్వాత, భారతదేశం అంతటా అవేక్ష కేంద్రాలు ఉండాలనేది మా దృష్టి అని ఉమా గూర్ఖా తెలియజేశారు.అవేక్ష, అంటే 'జాగ్రత్త వహించడం' అనేది పారిశ్రామిక కార్మికుల పిల్లలకు, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ఉద్దేశించిన డేకేర్ సౌకర్యం.తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆశీస్సులతో విజయవంతంగా 2022 మే 10న ప్రారంభించబడింది, జీడిమెట్ల, చెర్లపల్లి, ఉప్పల్ మరియు కాళ్లకల్లోని పారిశ్రామిక ప్రాంతాలలో ఒక్కొక్కటి 4 అవేక్ష డే-కేర్ సెంటర్లు మొదటి స్థానంలో నిలిచాయి. ఆ తర్వాత మరో నాలుగు కేంద్రాలు, మౌలాలి పాశమైలారం, జీనోమ్ వ్యాలీ, కోకాపేట్లోని మై హోమ్ నిషాదలో ఒక్కొక్కటి ప్రారంభించబడ్డాయి. మార్చిలో నాలుగు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పుడు మరో రెండు తెరుచుకున్నాయి. వీటితో మొత్తం 14 కేంద్రాలను ప్రారంభించింది.ఇప్పటి వరకు 12 కేంద్రాల ప్రభావంతో 200 మంది చిన్నారులు లబ్ధి పొందారు. 150 మంది తల్లులకు పని చేసే అధికారం కల్పించారు. ఇప్పటివరకు గృహనిర్మాతలుగా ఉన్న మహిళలు ఇప్పుడు అవేక్షలో 25 మంది ఉన్నారు. చాలా మంది మహిళలు ఆర్థికంగా సాధికారత పొందారు మరియు వీరిలో 60% మంది ఈ సదుపాయం కారణంగా మొదటి సారి ఉద్యోగాలను చేపట్టవచ్చు. అంతేకాకుండా, పిల్లల క్రమశిక్షణ, సృజనాత్మకత తీవ్రంగా అభివృద్ధి చెందాయి.రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి కేంద్రాలు తో అమర్చబడి ఉంటాయి. పసిబిడ్డలు రోజంతా తమ బసను ఆస్వాదించడానికి ప్రోత్సహించే ఆనందకరమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి అవసరమైన సౌకర్యాలు అందించబడ్డాయి. ప్రతి డే-కేర్ సెంటర్ 500 నుండి 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 20-30 మంది పిల్లలను చూసుకునేలా పూర్తి స్థాయిలో సన్నద్ధమయ్యారు. ఒక్కో కేంద్రంలో కోఆర్డినేటర్, సీనియర్ కేర్టేకర్, జూనియర్ కేర్టేకర్ ముగ్గురు సిబ్బంది ఉంటారు. ఒక విజిలెన్స్ బ్రా ఎండం, మానిటరింగ్ ఫుటేజీ, అర్హత కలిగిన శిక్షకులు మరియు సిస్టమ్స్ ఆడిటర్లు అత్యుత్తమ ప్రమాణాలు నిర్వహించబడుతున్నాయని నిర్ధారిస్తారు. సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాల ద్వారా నైపుణ్యాలను సులభతరం చేయడం ద్వారా. వారిని విజయవంతమైన వ్యవస్థాపకులుగా చేయడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించడం లక్ష్యం. దీన్ని దృష్టిలో ఉంచుకుని శ్రామిక మహిళలకు, ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మద్దతునిచ్చే కొత్త ఆలోచనను రూపొందించింది. దీని ఫలితంగా అవేక్ష డేకేర్ సెంటర్లు ప్రారంభించబడ్డాయి, పారిశ్రామిక కార్మికులు, కార్మికుల పేద పిల్లలకు ఉచిత డేకేర్ అందించే సౌకర్యం, తద్వారా మహిళలు తమ ఉద్యోగాలు, ఆర్థిక స్వాతంత్ర్యంపై దృష్టి పెట్టవచ్చు.

## ఏ.సి.గార్డ్స్‌లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేసిన మెహిదీపట్నం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికార సిబ్బంది



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃమహావీర్ ఆసుపత్రి ఏ.సి.గార్డ్స్ వెనుకగల బస్తీలో ఓ ఇంటి యాజమాని భవన నిర్మాణంకు బల్దియా ద్వారా కేవలం 3 అంతస్థులకు తగిన పర్మిషన్ తీసుకుని, అదనంగా మరో రెండు అంతస్థులు ,పెంట్‌హౌజ్‌ను అక్రమంగా నిర్మించడంతో బల్దియా మెహిదీపట్నం సర్కిల్ -12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. కృష్ణామూర్తి ఆధ్వర్యంలో గురువారం కూల్చివేతల కార్యక్రమం జరిగింది. ఈ కూల్చివేత కార్యక్రమంలో సర్కిల్ సెక్షన్ అధికారి నర్సింగ్‌రావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



## బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి ఎన్నికల సమీక్షా సమావేశం

### హాజరైన పార్లమెంట్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కార్యాలయంలో బిజెపి డివిజన్ పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్లమెంట్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేశంలో మోథీని మరోసారి ప్రధానమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజలంతా భారతీయ జనతా పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారన్నారు. దేశం అభివృద్ధి కొరకు మరోసారి మోథీ ప్రధాని కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు, బూత్ ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చేతి గుర్తుకు ఓటేద్దాం - సునీతమ్మను గెలిపించుకుందాం

### మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది పట్నం సునీత మహేందర్‌రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నరామ్మోహన్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె డివిజన్ పరిధిలోని సామనగర్, సిద్దివినాయకనగర్ కాలనీ, సిబిఐ కాలనీ, విజయ్‌నగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, గాంధీనగర్, శ్రీరామ్‌నగర్, అనంతవేణినగర్ కాలనీలలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు సాగుతున్నాయని, సునీతమ్మ గెలుపుద్వారా మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.



కాప్రా ,మేజర్ న్యూస్.. మల్కాజ్గిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా సమావేశం గురువారం చక్రిపురం సిరి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నానావత్ రవి నాయక్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత కాలంలో చేసిన పలు అభివృాఎద్ధి కార్యక్రమాలను వివరించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , సీనియర్ నాయకులు మర్రి మోహన్ రెడ్డి , హరినాయక్ , చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాదం , లక్ష్మణ్ గౌడ్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ సురేందర్ గౌడ్ , గణేష్ ముదిరాజు , ఆర్ వెంకటేశ్వర్లు , మల్లేష్ వంశరాజు పాల్గొన్నారు,

# కార్పోరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీ మారడం హేయమైన చర్య

● పదవుల కోసం చేరే వారి విషయంలో అధిష్టానం ఆలోచించాలి ●కొత్త రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నటువంటి భారతీయ జనతా పార్టీలో చేరి ప్రజా ప్రతినిధిగా గెలిచిన కొద్ది సమయంలోనే వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీని వీడడం హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బిజెపి ర ంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. పార్టీలోకి కొత్తగా వచ్చి గెలిచి పార్టీని వీడినా కూడా పార్టీకి ఎలాంటి నష్టం లేదని, వనస్థలిపురం ప్రాంతంలో సుశిక్షతులైన ఎంతో మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉన్నారని వారంతా పార్టీతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. గురువారం వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన వెంకటేశ్వర్‌రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని విధాలుగా సహకరించి గెలిపించి మా నాయకుడు అని చెప్పుకుంటున్న వేళ చడీ చప్పుడు లేకుండా పార్టీ మారడం విచారకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ అధిష్టానం పార్టీలో చేరే వారి విషయంలో ఒకటికి పది సార్లు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్, జక్కిడిలు పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఇలాంటి చర్యల మూలంగా పార్టీ కార్యకర్తల మనోధైర్యం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పదవుల కోసం పార్టీలోకి వచ్చే వారి విషయంలో పార్టీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా బిజెపి నాయకులు పార్టీ అధినాయకత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొత్త రవీందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, నూతి శ్రీనివాస్‌రావు, తడకమళ్ల విజయ్‌కుమార్, చిన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ప్రభుత్వ ఉద్యోగులందరు పూర్తిగా వినియోగించుకోవాలి-ఆర్.ఓ. అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఈనెల 3వ తేదినుంచి 8వ తేదివరకు పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరు పూర్తిగా వినియోగించుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి కోరారు. గురువారం రాత్రి అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన సెంటర్‌లో ఏర్పాట్లను ఆయన దగ్గర ఉండి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే,3వ తేది శుక్రవారంనుంచి మే,8వ తేదివరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఫెసిలిటేషన సెంటర్‌లో ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేవారికి ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తాగునీరు,టెంట్,ఏయిర్ కూలర్లు, మజ్జీగ, తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, హైదరాబాద్ డివిజన్ ఆర్.డి.ఓ.



మహిపాల్‌రెడ్డి, నోడల్ అధికారి రమేష్, ఏ.ఆర్.ఓ.ఎం. ప్రేమ్‌కుమార్, జయమ్మ,చంద్రశేఖర్,జయశ్రీ,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నేడు ఎల్బీనగర్‌లో కాగడాల ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసామాజిక వ్యతిరేక అజెండా బిజెపి,ఆర్.ఎస్.ఎస్‌ల రాజ్యాంగ రద్దు తద్వారా రిజర్వేషన్ ను శాశ్వతంగా ఎత్తి వేసి సామాజిక అస్థిరత వాతావరణం సృష్టించే రహస్య అజెండా అమలులో భాగంగా 4 వందల సీట్లు కోరుతున్న బిజెపి పార్టీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ దేశంలో దళిత గిరిజన బిసి వర్గాలు నేడు ఈ స్థాయి లో విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధితో పాటు సమాజిక వందల సంవత్సరాలు జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా చైతన్యం కావడానికి ప్రధాన కారణం మన రాజ్యాంగం హక్కులు, రిజర్వేషన్స్ అలాంటి ప్రాథమిక మౌళిక హక్కులను అణచి వేత ద్వారా బిజెపి,ఆర్ఎస్ఎస్‌ల మౌళిక సిద్ధాంతాన్ని నేడు అమలు చేయడానికి జరుగతున్న ప్రయత్నాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వివరించారు. దీనికి నిరసనగా ఎల్బీనగర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఎల్బీనగర్‌లో కాగడాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎల్బీనగర్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు జరుగనున్న ఈ కాగడాల ప్రదర్శనకు ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు బీమిడి రామక్రిష్ణారెడ్డి, పార్వతి, గణేష్‌రెడ్డి, మెరుగు రమేష్‌రెడ్డి, విద్యారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన రాంసింగ్‌పురా సత్యనారాయణనగర్ కాలనీ

# భారతి హైస్కూల్ విద్యార్థులు



ఎం.అమృత వర్షిణి,(9.7.గ్రేడ్).



జస్‌వంత్ నాయక్,(9.2 గ్రేడ్)



ఆర్.సాయి తేజ చారి,(9.0 గ్రేడ్)

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్‌ః పదవ తరగతి పరీక్షల్లో రాంసింగ్‌పురా సత్యనారాయణనగర్ కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ భారతి హైస్కూల్ విద్యార్థిని,విద్యార్థులు తమ సత్తాను చాటిచెప్పారు. ఈ పరీక్షలో 9.7 జి.పి.ఏ.గ్రేడ్‌ను సాధించి,పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టారు. ఈ పరీక్షలో పాఠశాలనుంచి మొత్తం 18 మంది పరీక్ష రాయగా, మొత్తం మంది విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులు అయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కొత్తపల్లి రాంకుమార్ తెలిపారు. ఈ పరీక్షలో తమ పాఠశాలనుంచి ఎం. అమృత వర్షిణి ఏకంగా 9.7 జి.పి.ఏ.గ్రేడ్‌ను సాధించి,పాఠశాలకే ఎంతో వన్నే తెచ్చారని,మరో విద్యార్థి జస్‌వంత్ నాయక్‌కూడ 9.2 జి.పి.ఏ.గ్రేడ్‌ను,ఆర్.సాయి తేజా చారి 9.0.జి. పి.ఏ.గ్రేడ్‌ను సాధించినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. భారత హైస్కూల్ ప్రారంభంనుంచి పదవ తరగతిలో ఎందరో విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష రాసి,నేడు ఎంతో ఉన్నత స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గతంలో మురికివాడ ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో అక్షరాస్యతకూడ తక్కువగా ఉండేదని, ఇలాంటి ప్రాంతంలో కార్మికుల చిన్నారులకు విద్యా బోధన చేసి,వారి జీవితాల్లో వెలుగు రేఖలు నింపినట్లు ఆయన చెప్పారు.

## టెన్త్ పరీక్షలో ప్రతిభను కనబర్చిన గుడిమల్కాపూర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు



ఎం. సాయి శరత్ (9.3 గ్రేడ్)

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః టెన్త్ పరీక్షలో గుడిమల్కాపూర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు తమ సత్తానుచాటారు. ఈ పరీక్షలో పాఠశాలనుంచి మొత్తం 35 మంది పరీక్ష రాయగా, 30 మంది ఉత్తీర్ణులయినట్లు పాఠశాల చైర్మన్ రాజు, డైరెక్టర్ కె. రాంకుమార్‌లు తెలిపారు. ఈసారి జరిగిన పదవ తరగతి పరీక్షలో తమ పాఠశాలనుంచి ఎం. సాయి శరత్ ఏకంగా 9.3 జి.పి.ఏ.గ్రేడ్‌ను సాధించి,తమ పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టారని,తమ పాఠశాల మేనేజ్‌మెంట్,అధ్యాపక బృందం కృషివల్ల ఏకంగా 30 మంది పరీక్షలో ఉత్తీర్ణుల య్యారని,ఈ ఫలితాలు తమ శ్రమకుతగ్గ ఫలితాన్ని ఇచ్చాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంవల్లకూడ తమ పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులు పరీక్షలో తమ సత్తాను చాటిచెప్పినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# నల్లగండ్లలో రంజిత్ రెడ్డికి మద్దతుగా జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారం

## ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ పూజిత గౌడ్,సీత రంజిత్ రెడ్డిలు

మియాపూర్,మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డిలతో కలిసి ఇంటింటికి నిర్వహించిన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృఎదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృఎద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,నల్లగండ్ల గ్రామ ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మాగంటిని ఆశీర్వదించారు... పద్మారావు గౌడ్‌ని ఆదరించండి

## - రోడ్‌షోలో కేటీఆర్





రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. రాబోవు ఎన్నకల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించి సికాంద్రాబాద్ పార్లమెంట్ సభ్యునిగా మీ ముందుకు వస్తున్న పద్మారావు గౌడ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ రహ్మత్‌నగర్, శ్రీరాంనగర్ మీదుగా గురువారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంనగర్‌లో కేటీఆర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన ఎలా ఉందో మీ అందరు గమనిస్తున్నారు. కరెంటు, నీటి కష్టాలు లేని తెలంగాణలో నేడు సమస్యలు మొదలు అయ్యాయి, పథకాల ఫలాలు అందడం లేదు అని పేర్కొంటు ఈ ఎన్నికల్లో 12 సీట్లు బీఆర్ఎస్‌కు ఇస్తే తిరిగి కేసీఆర్ అధికారంలోకి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నగర పరిధిలో 16 సీట్లు ఇచ్చి ప్రజలు గౌరవిస్తే జిల్లాలలోని ఓటర్లు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాయ మాటాలు నమ్మి మోసపోయారని పేర్కొంటు అవినీత రహిత వ్యక్తి , విలువలతో కూడిన రాజకీయ నాయకులనిగా పేరొందిన పద్మా రావు గౌడ్‌ను కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్‌ను ఆశీర్వదించారు, ఈ ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఆదరించి పార్లమెంట్‌కు పంపించాలని పిలుపునిచ్చారు. పద్మారావు మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాంలో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడడం ఎవ్వరూ ఆపలేరు లక్ష మెజార్టీ సాధించి చరిత్ర సృష్టించబోతున్నాము ఒక్కరికి ఒక్కరు సహకరించుకుంటు కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. సెక్యూలర్ విదానాలతో కులమతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేసిన పార్టీ బీఆర్ఎస్ ఒక్కటే అని ఉద్ఘాటిస్తు కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు దేదీప్యరావు, రాజ్‌కుమార్ పటేల్, పెద్ద సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ - కొండా





హైదరాబాద్, 2 మే 2024: భారతదేశాన్ని హిందూ ధర్మాన్ని రక్షిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమే అన్నారు బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. గురువారం ఆయన మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురం, సరూర్ నగర్ లో నిర్వహించిన బిజెపి బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీకి పోటీనే లేదన్నారు. దేశము మొత్తం ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినదిస్తోందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలందరికీ అన్ని ఇస్తున్న ప్రతిపక్షాలు మాత్రం ఏమి ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నగరాలు, పట్టణాల అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందన్నారు. ఆ నిధులతోనే పట్టణ ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం, పార్కుల నిర్వహణ వంటి పనులు జరుగుతున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. కానీ గత ప్రభుత్వం మాత్రం ఆ విషయాలు ప్రజలకు చెప్పకుండా కాలేశ్వరాలు, కుంభకోణాలతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆయన చెప్పారు. ఉదయం 4 గంటలకు నిద్ర లేచే మోడీ రాత్ర 11 గంటల వరకు దేశం కోసం పని చేస్తున్నారని అలాంటి నాయకుడే మరోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గ్యారంటీలు ఇచ్చి ఒక గ్యారెంటీని కూడా పూర్తి చేయలేదని ఆయన ఆరోపించారు. రెండు లక్షలు రుణమాఫీ చేస్తానన్న రేవంత్ రెడ్డి రెండు పైసలను కూడా మాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు. చేవెళ్ల లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఘోరంగా ఓడిపోతారని అన్నారు విశ్వేశ్వర్ రెడ్డి. గతంలో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమంగా గెలిచారని ఆరోపించారు. కోళ్ల దాన స్కాం, అంగన్వాడీ గుడ్ల కుంభకోణాలతో కోట్ల ఐదు రూపాయల ప్రజాధనాన్ని రంజిత్ రెడ్డి కాజేసారని ఆరోపించారు. కబ్జాలు అక్రమాలతో రంజిత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. బైక్ ర్యాలీ లో బిజెపి పలువురు నాయకులు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి : భిక్షపతి యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈటెల రాజేందర్ ని భారీ మెజార్టీతో గెలిపి ంచాలని బిక్షపతి యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఔట్ లో మల్కాజిగిరి భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుకై ఇంటింటి ప్రచారంలో భాగంగా వారంతపు సంతలో బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, 29వ డివిజన్ అధ్యక్షులు సచిన్, 28వ డివిజన్ అధ్యక్షులు మాధవరావు, సీనియర్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్,రచ్చ చక్రధర్, బాబు చౌదరి, శ్రీనివాసరావు, కాలనీవాసులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# చేవేళ్ళ అభివృద్ధి సాధించాలంటే రంజిత్‌రెడ్డిని గెలిపించాలి : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

కందుకూరు,మేజర్ న్యూస్ (మే 02): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే గడ్డం రంజిత్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని లేమూర్ గ్రామంలో రాణప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, జంగిలీ వీరేష్, మూల హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేచ్ఛ, సమానత్వం, యువతకు ఆదర్శం, విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. వచ్చే పదిరోజులు కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో మాజీ సర్పంచ్‌లు గూడూరు కొండా రెడ్డి, కృష్ణరామ్‌భూపాల్‌రెడ్డి, సదానంద్ గౌడ్, వట్నాల ఈశ్వర్ గౌడ్, ఎండి.అఖిల్ అహ్మద్‌చ మంచాల భాస్కర్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డ, లోకేందర్‌రెడ్డి, సురసాని వీరారెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, లుల్వి దేవేందర్, మరేష్, మంచాల లక్ష్మయ్య, ధన్నారం రవి, భిక్షపతి, కిరణ్ గౌడ్, స్వామి ,పాపయ్య, మహిపాల్, సురసాని వెంకట్‌రెడ్డి ముచ్చర్ల నర్సింహ, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



